## ఇజ్రాయెల్‌పై విజయం సాధించాం

ఇజ్రాయెల్‌పై ఇరాన్ 'విజయం' సాధించిందని, అమెరికాను కూడా చావుదెబ్బ తీశామని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్‌ను నేరుగా ప్రస్తావించకుండా, "మోసపూరిత జియోనిస్ట్ పాలన" అంటూ సంబోధించారు. ఈ మేరకు ఆయన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా స్పందించారు."ఎంత గందరగోళం సృష్టించినా, ఎన్ని ప్రకటనలు చేసినా, జియోనిస్ట్ పాలన ఆచరణాత్మకంగా ఇస్లామిక్ రిపబ్లిక్ దెబ్బలకు చిత్తయి, నలిగిపోయింది"


# నిజం చెప్తుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక


## ఆ మాటలు నేను అనలేదు

ప్రముఖ సినీ నటి ప్రియాంకా చోప్రా, పురుషులు ఎలాంటి మహిళలను వివాహం చేసుకోవాలనే అంశంపై తాను చేసినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కొన్ని వ్యాఖ్యలపై తాజాగా స్పందించారు. ఆ వ్యాఖ్యలు తాను చేయలేదని ఆమె స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు వార్తలు సులభంగా వైరల్ అవుతుండటం విచారకరమని ఆమె అన్నారు."వర్జినిటీ ఉన్న అమ్మాయిని కాదు, మంచి గుణాలున్న మహిళను వివాహం


సూర్యాపేట | శుక్రవారం | 27-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:105 | పేజీలు: 4 | వెల: రూ.1/-




### తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు కేసీఆర్

# ప్రాజెక్టులు నిర్మించారు

### సీఎం రేవంత్ రెడ్డికి 'అవినీతి చక్రవర్తి' బిరుదు ఇస్తాం

- కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు
- సీఎం రేవంత్ రెడ్డికి 'అవినీతి చక్రవర్తి' బిరుదు ఇస్తున్నామని ప్రకటన
- ఏడాదిన్నరలోనే 2 లక్షల కోట్ల అప్పు.. ఆ డబ్బు ఏంచేశారని నిలదీసిన ఎమ్మెల్సీ
- చంద్రబాబు, రేవంత్ రెడ్డిల భేటీ తర్వాతే బనకచర్లకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని ఆరోపణ
- అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల మేర అప్పు చేసింది
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,జూన్26,(నిజం చెప్తుతాం) మాజీ ముఖ్యమంత్రి, తన తండ్రి కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు కేసీఆర్ ప్రాజెక్టులు నిర్మించారని, ఇందుకోసం ఆయన అప్పులు చేశారని, ఆ అప్పులను తన హయాంలోనే తిరిగి చెల్లించారని ఆమె తెలిపారు. ఈ రోజు ఉదయం జూబ్లీహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల మేర అప్పు చేసిందని కవిత ఆరోపించారు. ఇంత భారీగా అప్పులు చేసినా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, మరి ఆ డబ్బంతా ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు.తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీ జరిగిన తర్వాతే ఏపీలోని బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని కవిత ఆరోపించారు.

### తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీఏ కార్యాలయాల్లో

# ఏసీబీ సోదాలు




- హైదరాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో ఏకకాలంలో తనిఖీలు
- ఉప్పల్, తిరుమలగిరి, మన్నెగూడ ఆర్టీఏ ఆఫీసుల్లో అధికారుల పరిశీలన
- తిరుమలగిరిలో ఇద్దరు క్లర్కులు, 10 మంది ఏజెంట్ల పట్టివేత
- ఉప్పల్‌లో 10 మంది ఏజెంట్లను అదుపులోకి తీసుకున్న ఏసీబీ
- డీఎస్పీల ఆధ్వర్యంలో కీలక దస్త్రాల తనిఖీ

### కేంద్రం రూ.375 కోట్లతో రాష్ట్రంలో చేపట్టనున్న

# పర్యాటక ప్రాజెక్టులు



రాజమండ్రిలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు నిర్మాణానికి గురువారం అంకురార్పణ జరిగింది. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.

- రాజమండ్రిలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు
- ప్రాజెక్టుల ఫోటో గ్యాలరీని తిలకించిన షెకావత్, పవన్
- గోదావరి రివర్ ఫ్రంట్ నుంచి ప్రాజెక్టు ప్రాంతం పరిశీలన
- హాజరైన రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు

### ఉగ్రవాదం, డబ్ల్యూఎండీల వ్యాప్తిపై

# ఐక్యంగా పోరాడాలి

- ఎస్‌సీవో రక్షణ మంత్రుల సమావేశంలో ఉగ్రవాదంపై రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు
- రాడికలైజేషన్, తీవ్రవాదం ప్రాంతానికి పెను సవాళ్లని ఉద్ఘాటన
- ఉగ్రవాదాన్ని పెంచి పోషించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకోవాలని హెచ్చరిక
- ఉగ్రవాద నిర్మూలనకు 'ఆపరేషన్ సిందూర్' వంటి చర్యలు ఉంటాయని స్పష్టీకరణ
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



### ఉద్యోగులు, పెన్షనర్లకు సర్కార్

# తీపికబురు

**పాత, కొత్త మెడికల్ బిల్లులకు మోక్షం.. రూ.180 కోట్లు విడుదల**

- నిధుల విడుదలకు ఆమోదం తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సుమారు 26,519 మందికి ప్రయోజనం చేకూరనుందని వెల్లడి
- ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల హర్షం






### గోదావరి పుష్కరాలకు

# మంత్రుల కమిటీ

- 2027లో గోదావరి పుష్కరాలు
- పుష్కరాలు సమర్థవంతంగా నిర్వహించేందుకు 12 మంది మంత్రులతో కమిటీని నియమించిన ప్రభుత్వం
- మెంబర్ కన్వీనర్ గా దేవాదాయ శాఖ కార్యదర్శి



# కోదాడలో రోడ్డు ప్రమాదం

- సూర్యాపేట జిల్లా కోదాడ బైపాస్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
- లారీని వెనుక నుంచి ఢీకొన్న కారు
- మృతులు కోనసీమ జిల్లా ఆలమూరు ఎస్సై అశోక్, కానిస్టేబుల్ స్వామి
- ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
- అతివేగం, నిద్రమత్తు వల్లే ప్రమాదమని పోలీసుల ప్రాథమిక అంచనా

# తిరుపతి, లేపాక్షిలో స్పేస్ సిటీలు

- స్పేస్ పాలసీ 4.0పై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఏపీ స్పేస్ పాలసీ
- 2025-35 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాల నిర్దేశం



## తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీఏ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు రవాణా శాఖ (ఆర్టీఏ) కార్యాలయాల్లో గురువారం ఉదయం నుంచి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ నగరంతో పాటు పెద్దపల్లి తదితర జిల్లాల్లోని ఆర్టీఏ కార్యాలయాల్లో ఏకకాలంలో ఈ సోదాలు జరుగుతుండటంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది.హైదరాబాద్‌లోని కీలక ప్రాంతాలైన ఉప్పల్, తిరుమలగిరి, మన్నెగూడ ఆర్టీఏ కార్యాలయాల్లో ఏసీబీ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. హైదరాబాద్ ఏసీబీ డీఎస్పీ శ్రీధర్, రంగారెడ్డి జిల్లా డీఎస్పీ ఆనంద్‌ల పర్యవేక్షణలో అధికారులు కార్యాలయాల్లోని రికార్డులను, కీలక పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.తిరుమలగిరి ఆర్టీఏ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఇద్దరు క్లర్క్‌లతో పాటు కార్యాలయం వద్ద తిష్టవేసిన 10 మంది ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. కార్యాలయం తలుపులు మూసివేసి, బయటి వ్యక్తుల ప్రవేశాన్ని నిలిపివేసి అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. అదేవిధంగా, ఉప్పల్ ఆర్టీఏ కార్యాలయంలో కూడా ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించి, సుమారు 10 మంది ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు.

## తిరుపతి, లేపాక్షిలో స్పేస్ సిటీలు: సీఎం చంద్రబాబు

స్పేస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలపడంతో పాటు, రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. పెట్టుబడుల లక్ష్యం నెరవేరితే ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీల ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి... 2025-35 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాలను నిర్దేశించారు. గురువారం నాడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థలను ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా విద్యార్థులు ఈ రంగం వైపు ఆకర్షితులు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే ప్లగ్ అండ్ ప్లే విధానంలో వినియోగించుకునేలా కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని, ఇందుకోసం టెక్నికల్ కమిటీ నియమించాలని ఆదేశించారు. కమ్యునికేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్న సంస్థలను ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేసమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారు,ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పేస్ విజన్ పాలసీ-2047 కింద కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు చేపడుతోందని... అలాగే స్టార్ లింక్, స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజన్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు ఈ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్నారని... భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనని సోమనాథ్ ముఖ్యమంత్రికి తెలిపారు. 45 శాతం వరకు రాయితీలకు ప్రతిపాదనలు స్పేస్ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు మరింత మెరుగ్గా పెట్టుబడి రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రూ.కోటి నుంచి రూ.2.5 కోట్ల వరకు మైక్రో, రూ.2.5 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు స్మాల్, రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు మీడియం, రూ.125 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు లార్జ్ కేటగిరీలుగా పెట్టుబడులను విభజించారు. రూ.500 కన్నా ఎక్కువ పెట్టుబడులను మెగా కేటగిరీ కింద పరిగణిస్తారు. 25 శాతం నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీ ఇచ్చేలా ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. అలాగే ఇందులో మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు.

## ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ తీపికబురు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఓ శుభవార్త అందించింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులకు సంబంధించిన నిధులను విడుదల చేసింది. మొత్తం రూ.180.30 కోట్ల విలువైన వైద్య బిల్లుల బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేసినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 26,519 మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ నిధులను విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన బకాయిలతో పాటు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న వైద్య బిల్లులను కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయడం గమనార్హం. ఈ పెండింగ్ బకాయిలను విడుదల చేయడం పట్ల ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారు స్వాగతించారు. ఈ చర్య ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని వారు అభిప్రాయపడ్డారు.

# ఉగ్రవాదం, డబ్ల్యూఎండీల వ్యాప్తిపై ఐక్యంగా పోరాడాలని పిలుపు

ఉగ్రవాదం, అణ్వాయుధాల వ్యాప్తి వంటి పెను సవాళ్లను ఎదుర్కోవడానికి షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సభ్య దేశాలన్నీ కలిసికట్టుగా, నిర్ణయాత్మకంగా ముందుకు సాగాలని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. చైనాలోని కింగ్‌డావో నగరంలో జరిగిన ఎస్‌సీవో రక్షణ మంత్రుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఉగ్రవాదం ఉన్నచోట శాంతి, శ్రేయస్సు మనుగడ సాగించలేవని స్పష్టం చేశారు. రాడికలైజేషన్, తీవ్రవాదం, పరస్పర విశ్వాస లోపం వంటివి ఈ ప్రాంతం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లని ఆయన నొక్కిచెప్పారు.ఉగ్రవాదాన్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రోత్సహించే, పెంచి పోషించే శక్తులు కచ్చితంగా తగిన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని రాజ్‌నాథ్ హెచ్చరించారు. "కొన్ని దేశాలు సరిహద్దు ఉగ్రవాదాన్ని తమ విధానపరమైన ఆయుధంగా వాడుకుంటూ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నాయి. ఇలాంటి ద్వంద్వ ప్రమాణాలకు తావుండకూడదు. అలాంటి దేశాలను విమర్శించడానికి ఎస్‌సీవో వెనుకాడకూడదు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.ఉగ్రవాదం విషయంలో భారత్ ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోదని (జీరో టాలరెన్స్) రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం నుంచి తమను తాము రక్షించుకునే హక్కు ఇందులో భాగమేనని పేర్కొన్నారు. ఉగ్రవాద కేంద్రాలు ఇకపై సురక్షితం కావని, వాటిని లక్ష్యంగా చేసుకోవడానికి వెనుకాడబోమని తాము నిరూపించామని అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత సరిహద్దు ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడానికి మే 7న 'ఆపరేషన్ సింధూర్'ను విజయవంతంగా చేపట్టామని వివరించారు.యువత రాడికలైజేషన్ బారిన పడకుండా నిరోధించడానికి ప్రపంచవ్యాప్త చర్యలు అవసరమని రాజ్‌నాథ్ సింగ్ నొక్కిచెప్పారు. ఎస్‌సీవో ప్రాంతీయ ఉగ్రవాద వ్యతిరేక విభాగం (రాట్స్) ఈ దిశగా సమన్వయంతో కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాదానికి దారితీసే రాడికలైజేషన్‌ను ఎదుర్కోవడంపై భారత్ అధ్యక్షతన జరిగిన ఎస్‌సీవో దేశాధినేతల మండలి సమావేశంలో జారీ చేసిన సంయుక్త ప్రకటన సంస్థ భాగస్వామ్య నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆయుధాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు ఉగ్రవాదులు డ్రోన్ల వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడాన్ని అరికట్టాలని సభ్య దేశాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంత పెద్ద, శక్తివంతమైన దేశమైనా ఒంటరిగా సమస్యలను పరిష్కరించుకోలేదని చెబుతూ, 'సర్వే జనా సుఖినో భవంతు' (ప్రజలందరూ సంతోషంగా ఉండాలి) అనే ప్రాచీన భారతీయ తత్వాన్ని ఉటంకించారు.అఫ్ఘానిస్థాన్‌లో శాంతి, స్థిరత్వానికి భారత్ స్థిరంగా మద్దతు ఇస్తుందని రక్షణ మంత్రి పునరుద్ఘాటించారు. ఎస్‌సీవో సభ్యుల మధ్య మరింత సహకారం, పరస్పర విశ్వాసం ఉండాలని పిలుపునిస్తూ రాజ్‌నాథ్ సింగ్ తన ప్రసంగాన్ని ముగించారు.

# రాజమండ్రిలో 'అఖండ గోదావరి' పర్యాటక ప్రాజెక్ట్ కు శంకుస్థాపన

రాజమండ్రిలో 'అఖండ గోదావరి' పర్యాటక ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసిన షెకావత్, పవన్ కల్యాణ్రాజమండ్రిలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు నిర్మాణానికి గురువారం అంకురార్పణ జరిగింది. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం గోదావరి తీర ప్రాంత అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారు.శంకుస్థాపన కార్యక్రమం అనంతరం, కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తున్న రూ.375 కోట్ల నిధులతో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని గజేంద్ర సింగ్ షెకావత్, పవన్ కల్యాణ్ తిలకించారు. అనంతరం, గోదావరి తీరంలోని రివర్ ఫ్రంట్ వ్యూ పాయింట్ నుంచి అఖండ గోదావరి ప్రాజెక్టును నిర్మించ తలపెట్టిన ప్రాంతాన్ని వారు పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారులు వారికి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా పర్యాటకం గణనీయంగా వృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. వీరితో పాటు కూటమి ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, గిడ్డి సత్యనారాయణ, మద్దిపాటి వెంకటరాజు, చిర్రి బాలరాజు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు కూడా హాజరయ్యారు.అలాగే, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (డీసీసీబీ) ఛైర్మన్ తుమ్మల రామస్వామి, జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర జిల్లా అధికారులు, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

# కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు

మాజీ ముఖ్యమంత్రి, తన తండ్రి కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు కేసీఆర్ ప్రాజెక్టులు నిర్మించారని, ఇందుకోసం ఆయన అప్పులు చేశారని, ఆ అప్పులను తన హయాంలోనే తిరిగి చెల్లించారని ఆమె తెలిపారు. ఈ రోజు ఉదయం జూబ్లీహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల మేర అప్పు చేసిందని కవిత ఆరోపించారు. ఇంత భారీగా అప్పులు చేసినా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, మరి ఆ డబ్బంతా ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు.తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీ జరిగిన తర్వాతే ఏపీలోని బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని కవిత ఆరోపించారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడేందుకు భయపడి బనకచర్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మౌనం వహిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ బిర్యానీ తినిపించి బనకచర్ల నీళ్లను చంద్రబాబుకు అప్పగిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ గతంలోనే "ఆంధ్రా బిర్యానీ" గురించి చెప్పారని గుర్తుచేశారు.బనకచర్ల ప్రాజెక్టు ద్వారా మెగా కంపెనీకి లబ్ధి చేకూర్చేందుకే దీనిని నిర్మిస్తున్నారని కవిత మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆంధ్రాలో మేధావులు కూడా సమావేశమయ్యారని కవిత తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి "అవినీతి చక్రవర్తి" అనే బిరుదు ఇస్తున్నామని, ఆయన అవినీతిపై జాగృతి ఆధ్వర్యంలో ఒక బుక్‌లెట్ ప్రచురించి రాష్ట్రవ్యాప్తంగా పంచుతామని కవిత ప్రకటించారు.18 నెలల పాలనలో రెండు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాము తెచ్చిన అప్పులతో కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ కడుతున్నామని సీఎం అంటున్నారని, కానీ రెండు లక్షల కోట్లు అప్పు చేసినా పింఛన్లు, మహాలక్ష్మి పథకం సరిగా అమలు కావడం లేదని విమర్శించారు. కేసీఆర్ ఆర్ఈసీ వద్ద అప్పులు తెచ్చి ప్రాజెక్టులు కట్టారని, ఆ అప్పులను తిరిగి చెల్లించారని, ఆర్ఈసీ సంస్థ కేసీఆర్ ప్రభుత్వానికి 'ఏ' గ్రేడ్ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్ఈసీకి కట్టాల్సిన రూ.1,320 కోట్లను జూన్ 28 లోపు చెల్లించాలని, లేకపోతే రాష్ట్రాన్ని డిఫాల్ట్‌గా ప్రకటిస్తామని ఆర్ఈసీ లేఖ రాసిందని కవిత పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రగతి అజెండా నుంచి పోలవరం ప్రాజెక్టు చర్చను తొలగించిందని కవిత విమర్శించారు. భద్రాచలం రాముడు ముంపునకు గురవుతున్నా, తెలంగాణలోని 8 మంది బీజేపీ ఎంపీలు నోరు మెదపడం లేదని దుయ్యబట్టారు. భద్రాచలం వద్ద ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని డిమాండ్ చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను మెగా, పొంగులేటి కంపెనీలు దక్కించుకున్నాయని, పనులు ప్రారంభం కాకముందే ఆ కంపెనీలకు అడ్వాన్స్‌లు చెల్లించారని ఆమె ఆరోపించారు.

# గోదావరి పుష్కరాలకు మంత్రుల కమిటీ .. ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ సర్కార్

2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏపీ ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. 12 మంది మంత్రులతో కూడిన ఈ ఉప సంఘం (కమిటీ) ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఉప సంఘంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సభ్యులుగా ఉంటారు. దేవాదాయశాఖ కార్యదర్శి ఈ కమిటీకి మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.గోదావరి పుష్కరాలను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ ఉప సంఘం కార్యాచరణను రూపొందించనుంది. ఆయా శాఖల అధికారులు మంత్రివర్గ ఉప సంఘానికి సహకరించాలని ప్రభుత్వం ఆదేశించింది.

# కోదాడలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఎస్సై, కానిస్టేబుల్ మృతి

సూర్యాపేట జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కోదాడ బైపాస్‌లోని దుర్గాపురం వద్ద జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న ఒక కారు అదుపుతప్పి ఆగి ఉన్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళితే... జాతీయ రహదారిపై వేగంగా దూసుకొచ్చిన కారు, దుర్గాపురం వద్దకు రాగానే ముందు వెళుతున్న లారీని వెనుక వైపు నుంచి ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారులో ఇరుక్కుపోయిన క్షతగాత్రులను అతి కష్టం మీద బయటకు తీసి, చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదంలో మరణించిన వారిని కోనసీమ జిల్లా ఆలమూరుకు చెందిన ఎస్సై అశోక్, కానిస్టేబుల్ స్వామిగా పోలీసులు గుర్తించారు. గాయపడిన మరో ఇద్దరి పరిస్థితి కూడా విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్లు సమాచారం. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం అతివేగం, డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణాలుగా పోలీసులు భావిస్తున్నారు.ఈ దుర్ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై మరింత లోతుగా విచారణ జరుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

హుజూర్ నగర్ జూన్ 27 నిజం చెపుతాం న్యూస్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం.శీను హుజూర్ నగర్ పట్టణంలో మున్సిపాలిటీ కార్మికులతో కలిసి శానిటైజర్ ఇన్స్పెక్టర్ అశోక్ కి వినతిపత్రం ఇచ్చిన అనంతరం శ్రీలం.శ్రీను మాట్లాడుతూ దేశంలో కార్మిక వ్యతిరేక పాలన కొనసాగుతుందని మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపైన జులై 9న దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కార్మికులు రోడ్లెక్కి నిరసన తెలియజేయాలని చిన్న పెద్ద పరిశ్రమలలో అని పనులను బంద్ చేసి నిరసన తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు కార్మికులకు పని భద్రత లేకుండా సమయపాలన 12:00 గంటలకు పెంచుతూ కార్మిక చట్టాలను సవరణ పేరుతో నాలుగు కోడలు విభజించి కార్మికుల తీవ్ర అన్యాయం చేస్తున్నారు యూనియన్ పెట్టుకునే హక్కును తీసివేస్తూ యాజమాన్యం ఇచ్చిందే తీసుకోవాలి తప్ప అడిగే హక్కు లేకుండా చేస్తూ దుర్మార్గమైన ఆలోచనతో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జులై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతన 26 వేల రూపాయలు ఇవ్వాలని



అసంఘటిత రంగ కార్మికులందరికీ కల్పించాలని , హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో చింతకాయల మల్లయ్య పంగ.ఎంకటి మున్సిపాలిటీ కార్మికులు మెరిగ.దుర్గారావు కష్టాల సైదులు అమరారపు సైదులు కర్నే రాంబాయి గోపాల్ దాస్ వీరబాబు మీసాల కుమారి దేవకరణ గారిని రాములు సోమపంగు చంద్రకళ పోనుగుపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# జూలై 9న జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రికసమ్మెను జయప్రదం చేయాలి...

**- సి.ఐ.టి.యు.మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి.**

నేరేడుచర్ల జూన్ 26(నిజం చెపుతాం న్యూస్):జూలై 9న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం నేరేడుచర్ల లోని రైస్ మిల్లులో యజమానులకు డ్రైవర్స్ యూనియన్ తరపున సమ్మె నోటీసు అందజేయడం జరిగినది సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులకు హెల్త్ కార్డు ప్రమాద బీమా ఏర్పాటు చేయాలని కార్మికుల పిల్లలకు యాజమాన్యం ఉచిత విద్యను అందించాలని కార్మికులకు ఉరితాడు లాంటి చట్టాలను రద్దు చేసేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు



ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్స్ అధ్యక్షుడు ఆకుల అంజి మడకశివ సైదులు రమేష్ ముత్తిలింగం శ్రీను మహేష్ శ్రీరాములు భిక్షం గోపి పాల్గొన్నారు

# దేశవ్యాప్త సమ్మె తో బిజెపి ఇంటి బాట పట్టాలి..

హుజూర్ నగర్ జూన్ 27 నిజం చెపుతాం న్యూస్ పెట్టుబడిదారీ వ్యవస్థ నశించాలి అని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ఆరోపించారుహుజూర్నగర్ లో వివిధ రంగాల కార్మికులతో రోషపతి మాట్లాడుతూ వచ్చే నెల జూలై 9న జాతీయ కార్మిక సంఘాలు ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థలు ఇచ్చిన సమ్మె పిలుపుని విజయవంతం చేయాలని కార్మికులు ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని సమ్మె ని విజయవంతం చేసి బిజెపిని తరిమికొట్టాలని గత 100 సంవత్సరాల నుండి బ్రిటిష్ కాలం నుండి వివిధ రూపాలలో పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కలరాస్తూ లేబర్ కోడ్ ద్వారా కార్మికుల హక్కులను కాలరాయాలని బిజెపి ప్రభుత్వం చూడటం అన్యాయమని మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడుదారు లో బాగు కోసం లేబర్ కోడు లనీ అమలు చేసి చేయాలని విస్తృత ప్రచారం చేయటం అన్యాయమని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకి 26,000 అసంఘటిత రంగ కార్మికులకు ఇవ్వాలన లేబర్ కమిషనర్ ఆఫీసర్ హాజమాష్ లేదని అన్నారు. రైస్ మిల్లు మున్సిపల్లు ఆల్ షాప్ గుమస్తాలు సిమెంట్ పరిశ్రమలు వివిధ సంస్థలు పనిచేసే కార్మికులు



పెద్ద ఎత్తున శ్రమ దోపిడీ గురవుతున్నారని మన హక్కుల్ని మన శ్రమల్ని దోపిడిని కాపాడుకోవడానికి జరిగే దేశవ్యాప్త సమ్మని పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో టిఎన్టిసి నాయకులు గుండెబోయిన ఎంకన్న యాదవ్ టిడిపి పట్టణ అధ్యక్షులు బొమ్మగానే వెంకటేశ్వర్లు గౌడ్ బీసీ సంఘం పట్టణ నాయకుడు చల్ల వంశీ నాగరాజు రామయ్య బిక్షం లక్ష్మీ స్వరూప దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలోగణితం సబ్జెక్టులో 92 మార్కులు పొందిన ఐదుగురు విద్యార్థులకు "ప్రతిభకు ప్రోత్సాహం"

**- విద్యార్థులకు పదివేల రూపాయలు నగదు బహుమతిని అందజేసిన.**

**- ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొణతం వెంకటరెడ్డి .**

నేరేడుచర్ల, జూన్ 26(నిజం చెపుతాం న్యూస్): తేదీ 26/ 6/ 2025 గురువారం రోజున న నేరేడుచర్లమండలకేంద్రంలోనిపీఎంశ్రీజిల్లాపరిషత్ఉన్నతపాఠశాల నేరేడుచర్ల గత పదవతరగతి పరీక్షలలో 100% (52/52) ఉ త్తీర్ణతతోపాటు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు గణితశాస్త్రంలో 92 మార్కులకు పైగాసాధించిన ఐదుగురు విద్యార్థులకు పాఠశాలలోగణిత సహోపాధ్యాయులు కొణతం వెంకటరెడ్డి వారి తండ్రిగారైన కొణతం సత్యనారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఒక్కొక్కవిద్యార్థికి వారి తల్లిదండ్రులసమక్షంలో రూ 10,000/ ల చొప్పున మొత్తం రూ. 50,000/ ల నగదు బహుమతిని ఉదయం ప్రార్థన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు చేతులమీదుగాఅందించారు అనంతరం హెచ్ఎం బట్టు మధు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలముందు విద్యార్థులలో పోటీతత్వాన్నిపెంచి చైతన్యపరచి ఉత్తమఫలితాలు సాధించేందుకు ఇట్టి నగదుబహుమతినిప్రకటించి ఉత్తమ ఫలితాలుసాధించేందుకు తమవంతుసహకరించిన గణిత సహోపాధ్యాయులు కొణతం




వెంకట్ రెడ్డి అభినందనీయులని కొనియాడారు తదుపరి హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు గణిత సహోపాధ్యాయులు వెంకట్ రెడ్డిని ఘనంగా సత్కరించి నగదు బహుమతిని పొందిన విద్యార్థులు పాల్వాయికీర్తన, బానోత్ మనోజ్, షేక్ ఇమ్రాన్, సంతోష్, కీర్తి లను అభినందించారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు ఏం సైదులు రషీద్ ఖాన్ జానకిరాములు శౌరి అన్నపూర్ణ నరసింహరావు నాగమణి మాధవి అశ్రుణ్ ఎన్ వెంకటేశ్వర్లు భానుమతి జానయ్య బికోజి యాదగిరి రామ్మూర్తి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు లాలు సాహెబ్ సరస్వతి నాగేష్ తదితరులువిద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# ఉచిత టోల్గేట్ కోసం పోస్ట్ కార్డు ఉద్యమం...

**- సుంకర క్రాంతి కుమార్ యారవ సురేష్ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల జూన్ 26(నిజం చెపుతాం న్యూస్):స్థానిక చిల్లేపల్లి లోని జాతీయ రహదారి టోల్గేట్ 20 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల వాహనదారులకు ఉచిత టోల్గేట్ సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ గురువారంస్థానిక ఎమ్మెల్యే తెలంగాణ భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు నలమాధ ఉత్తమ్కుమార్ రెడ్డి కి విన్నపిస్తూ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నేరేడుచర్ల సామాజిక కార్యకర్తలు సుంకర సుంకర క్రాంతి కుమార్ , యారవ సురేష్ , ..లు పోస్ట్ కార్డు ద్వారా ఉద్యమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి నితిన్ గడ్కరి టోల్గేట్ల విషయంలో పార్లమెంటు సాక్షిగా 20 కిలోమీటర్ల పరిధిలోని ప్రతి వాహనదారునికి ఉచిత టోల్గేట్ సౌకర్యం కల్పిస్తున్నామని ప్రకటించారని. కొన్నిచోట్ల ఉచిత ప్రయాణానికి అనుమతులు లభించినప్పటికీ చిల్లేపల్లి టోల్గేట్ యాజమాన్యం మాత్రం దానికి నిరాకరించడంతో నేరేడుచర్ల పట్టణ మరియు మండల 20 కిలోమీటర్ల పరిధిలోని వాహనదారులతో రెండు పర్యాయాలు ధర్నాలు, రాస్తారోకోలు, విన్నపాలు సమర్పించినప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని నేరేడుచర్ల పరిధిలోని వాహనదారులు నిత్యం



ఏదో ఒక అవసరం కోసం మిర్యాలగూడ కు వెళుతూ వస్తూ ఉ ంటూరని , పెట్రోల్ బారానికి తోడు అదనంగా 85 రూపాయల టోల్గేట్ రుసుము చెల్లించాల్సి వస్తుందన్న ఆవేదనలో వాహనదారులు ఉన్నారని ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్తే కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూడాలన్న ఉద్దేశంతో వాహనదారుల బాధలు తెలియపరిచేందుకే పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మంత్రి ఉ త్తమ్వెంటనే సమస్య పరిష్కరించేలా చర్యలు చూపాలని కోరారు.

# పైసలు కొట్టు టీసీ పట్టు...

**- టిసీలకై విద్యార్థులు దగ్గర డబ్బులు డిమాండ్-**

కోదాడ,జూన్ 26( నిజం చెపుతాం )అసలే పేద విద్యార్థులు ఆర్థిక సోమత లేక ప్రభుత్వ పాఠశాలల్లో వారి తల్లిదండ్రులు పిల్లలను చేర్పిస్తే ఇక్కడ కూడా డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. కోదాడ పట్టణంలోని ఆజాద్ నగర్ ఏరియాలో గల పీఎం శ్రీ బాలికల ఉ న్నత పాఠశాలలో విద్యార్థులు టీసీ కి వస్తే 200 రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇవ్వని ఎడల ఏదో కారణం చెప్పి మళ్లీ రమ్మని పాఠశాల సిబ్బంది వేధిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సంబంధిత విషయం పై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని



విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు.

# విశ్రాంతి ఉద్యోగస్తులకు సామూహిక జన్మదిన వేడుకలు

**- జన్మదినం జరుపుకుంటున్న విశ్రాంతి ఉ ద్యోగస్తులకు పూలదండలతో శాలువాలతో సత్కారం.**

**- పెన్షనర్ భవనం నందు అధ్యక్షుడు సిహెచ్ పూర్ణచంద్రారెడ్డి ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల జూన్ 26( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండల విశ్రాంత ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు గురువారం శ్రీ సిహెచ్ పూర్ణచంద్రారెడ్డి అధ్యక్షతన పెన్షనర్స్ భవనమునందు ఈ క్రింద పేర్కొనబడిన నరజాల కృష్ణారావు పోతుగంటి సత్యనారాయణ ఇంజమూరి లక్ష్మి ఎండి దుర్గన్న ధారలను పూలమాల శాలువలతో ఘనంగా సత్కరించినారు ఈ కార్యక్రమమునందు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇక ముందు పెన్షనర్స్ కు ఎలాంటి పి ఆర్ సి లు గాని డీఏలు గాని లేవని



పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ఆర్థిక బిల్లును ఉపసంహరించు కోవాలని కోరినారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగస్తులుచావ వీరభద్రరావు పి శ్రీరామ్ రెడ్డి జి రామస్వామి బి బుద్ధారెడ్డి జి సైదిరెడ్డి పి.వి.రమణారావు లక్ష్మారెడ్డి జి ఎస్ బోస్ వెంకటేశ్వర్లు తెరిసా మొదలైన వారు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోమొక్కలు నాటే కార్యక్రమం

హుజూర్ నగర్ జూన్ 27 నిజం చెపుతాం న్యూస్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి పోలింగ్ బూత్ లోమా కే నామ్ ఏక్ పేడ్' అమ్మ పేరుతో ఒక మొక్కకార్యక్రమంలో భాగంగా 209 పోలింగ్ బూత్ ఎన్జీవోస్ కాలనీలో భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మరియు పట్టణ కమిటీ అందరూ కలిసి మొక్కను నాటడం జరిగింది. ఈ సందర్భంగా కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా మొక్కలను నాటాలని నాటడమే కాదు వాటిని సరిగా పెంచడంతో వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం వాతావరణంలో కాలుష్య శాతం బాగా పెరిగిపోయిందని ఇలానే ఉంటే భవిష్యత్తులో మనము గాలిని సైతం కొనుక్కోవాల్సినటువంటి పరిస్థితి వస్తుందని అది రాకూడదంటే మనం మనం పరిసరాలను కాపాడుకోవాలని మొక్కలను పెద్ద ఎత్తున నాటి వాటిని



పెంచినట్లయితే మనము ఆరోగ్యంగా ఉండటంతో పాటు, ఆరోగ్యమైన జీవితం గడపడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, ఉపాధ్యక్షులు పైడిమర్రి విజయ్, నాగేంద్ర చారి మండల నాయకులు చుక్క హరీష్, బత్తుల ఉపేందర్, బల్వంత్ సింగ్, యల్లావుల సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రుణాల మాఫీ లో భాగంగా డాక్యుమెంట్ల పరిశీలిస్తున్న భువనగిరి జిల్లా ఎడి శ్రీనివాస్

సంస్థాన్ నారాయణపురం,జూన్26,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత కార్మికుల ఋణమాఫీ లో భాగంగా తెలంగాణ చేనేత జౌళి శాఖ,యాదాద్రి భువనగిరి జిల్లా అధికారి,(ఎడి)శ్రీనివాస్,ఆధ్వర్యంలో చేనేత కార్మికుల రుణాల



డాక్యుమెంట్లను సంబంధిత బ్యాంకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,గ్రామీణ వికాస్ బ్యాంక్ల లో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏడిఓ బాల మోహన్ రెడ్డి,రాపోలు రమాకాంత్,సంస్థాన్ నారాయణపురం చేనేత సహకార సంఘం ప్రొడక్షన్ ఇంచార్జ్ గుర్రం సత్యనారాయణ,అధికారులు,బ్యాంకు సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.

# మూడోసారి పాల సంఘం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పైళ్ల సుదర్శన్ రెడ్డి

మోటకొండూరు: జూన్26 (నిజం చెపుతాం) మోటకొండూరు మండల పరిధిలోని నాంచారి పేట గ్రామంలో మూడోసారి పాల సంఘం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైళ్ళ సుదర్శన్ రెడ్డి, పాల సంఘం డైరెక్టర్లు గంధమల్ల లింగస్వామి,పీసరి పెంటారెడ్డి,ఏనుగు శ్రీనివాస్ రెడ్డి,సామ శ్రీనివాస్ రెడ్డి,గందమల్ల ఇస్తారి,బచ్చే ఐలయ్య,సామ మల్లా రెడ్డి,బచ్చే గణేష్,పైళ్ళ దయాకర్ రెడ్డి,గ్రామ పెద్దలు



సీనియర్ నాయకులు ఇనుగంటి సత్యనారాయణ శర్మ,పైళ్ల విఠల్ రెడ్డి,పైళ్ల సుధాకర్ రెడ్డి,పైళ్ల ప్రసన్నకుమార్ రెడ్డి,పైళ్ల రమేష్ రెడ్డి,పీసరి మల్లారెడ్డి,పైళ్ల లింగారెడ్డి,పైళ్ల శేఖర్ రెడ్డి, కంది వెంకట్రామిరెడ్డి గంగదారి రమేష్,పైళ్ల మల్లారెడ్డి,ముస్కు పుల్లారెడ్డి,పైళ్ల జంగారెడ్డి, గంధమల్ల యాదయ్య,నల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.డ్డి

# డిండి కేంద్రంగా జోరుగా సారా బెల్లం వ్యాపారం

**- చూసి చూడనట్లుగా అధికారుల తీరు**
**- మామూళ్ల మత్తులో ఆబ్కారీ శాఖ**
**- నాటుసారాకు బానిసలై ప్రాణాలను కోల్పుతున్నయువకులు**
**- నామ మాత్రంగా తనిఖీలు చేస్తున్న అధికారులు**




డిండి, జూన్ 26, నిజంచెపుతాం :నల్గొండ సరిహద్దులో ఉన్న డిండి మండల కేంద్రంగా నిషేధిత నల్ల బెల్లం పట్టిక వ్యాపారం అడ్డు అదుపు లేకుండా సాగుతుంది. నాటు సారా తయారికిముడి సరుకుగా ఉపయోగించే పదార్థాలను రాత్రి వేళల్లో తండాలకు,గ్రామాలకు తరలించి దళారులు సొమ్ము చేసుకుంటున్నారు.నల్లబెల్లం నాటుసారా తయారీకి అడ్డుకట్ట వేయాల్సిన ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లుగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.హైద్రబాద్ నుంచి అర్ధరాత్రి కార్లు,ఆటోలు, మరియు ఇతర వాహనాల్లో నల్లబెల్లం పట్టికను తరలించి వ్యవసాయ బావులు, పొలావద్దకు చేర్చి తండాల్లో ఏర్పాటు చేసుకున్న ఎజెంట్ల కు ఫోన్ ల ద్వారా సమాచారం చేరవేసి అక్కడినుండి గుట్టుగా నిల్వ చేసుకుని నాటుసారా తయారీకి విక్రయిస్తున్నారు.హైద్రాబాద్ నుంచి వచ్చే మార్గంలో మామూలు అందిస్తున్నట్లు తెలుస్తోంది దీనికి తోడు నల్లబెల్లం అనుమానం రాకుండా ఉండేవిధంగా ఖరీదైన కార్లలో తరలిస్తున్నారని వినికిడి. ఉన్నతాధికారులుఅదేశించినప్పడు మాత్రమే ఏదో హడావిడి చేస్తూ ఒకటో రెండో కేసులు నమోదుచేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి.నాటు సారాకి బానిసలు గా మారి యువకులు తమ బంగారులాంటి భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటున్నారని, కాయా కష్టం చేసి తెచ్చుకున్న కూలి డబ్బులునాటు సారాకి ఖర్చు చేసి ప్రాణలమీదికి తెచ్చుకుంటున్నారని సారతయారిలో బెల్లం ,పట్టిక తో పాటు యూరియా, మత్తుకలిగించేందుకు హానికారక రసాయన పదార్థాలు కలుపుతున్నట్లు తెలుస్తుంది. ఇటీవల డిండి మండల కేంద్రానికి చెందిన యాదయ్య,మల్లెపాపి ఇద మయ్య,చింత మొగుళాలు నాటు సారకు అలవాటై మృత్యు వాతపడ్డారు.వీరంతా 30 సంబీబీ లోపు వారే మరికొంత మంది నాటుసారా కి బానిసలై ఆరోగ్యం క్షీణించి తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నాటు సారకి ఉపయోగించే నల్లబెల్లం పట్టిక రవాణాను అరికట్టాలని పేదల జీవితాలను హరిస్తున్న నాటు సారా మహమ్మారిని పల్లెల్లో గ్రామాల్లో తయారు చేయకుండా చూడాలని డిండి మండల ప్రజలు ఎక్సైజ్ అధికారులను కోరుతున్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తాం

తుర్కపల్లి, జూన్ 26(నిజం చెపుతాం) : అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని తాసిల్దార్ దేశ నాయక్ అన్నారు.తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గతంలో 22 ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందజేసినట్లు గురువారం 123 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. రెండో విడతలో 82 ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేయనున్నట్లు తెలిపారు. వాసాలమర్రి గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని, రానివారు అధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రఘు రామారావు, పంచాయతీ కార్యదర్శులు బైండ్ల మధు,



శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు, కారోబర్ పలుగుల ప్రశాంతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.


# రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ను ఘనంగా సన్మానించిన పిట్టల బాలరాజ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 26(నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కుటుంబ సమేతంగా గురువారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దైవ దర్శనం కోసం వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఆద్వర్యంలో స్వాగతం పలికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మిద్దెల జితెందర్ మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారాలతో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సేవాదళ్ పార్టీ బలోపేతం కొరకు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ బూత్ స్థాయి గ్రామస్థాయి బలోపేతం చేసి రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అయిదు వందలకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ 200 యూనిట్ల వరకు కరెంట్ బిల్లు ఉచితం10 లక్షల ఆరోగ్యశ్రీ పథకాలు ప్రజలలోకి విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడం జరిగిందని అన్నారు. రేషన్ బియ్యం ఇవ్వడం ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు 5 లక్షల వరకు ఇల్లు కట్టుకునే వారికి ఇల్లు కట్టుకోవడం జరుగుతుందని అన్నారు.



రాబోయే స్థానిక సంస్థలు గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు ప్రతి ఒక్కరు కష్టపడి గెలిపించు కుందామని అన్నారు. పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ...జితేందర్ కుటుంబ సభ్యులు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని భవిష్యత్తులో ఎమ్మెల్సీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ జాయింట్ సెక్రెటరీ సుబ్బారి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు సామల రవీందర్,ఉప్పునూతల రాజశేఖర్,అధ్యక్షులు సేవాదళ్ సురేష్,కూర్ ప్రకాష్,జల్తారాజ్ రాజు గౌడ్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి



చౌటుప్పల్,జూన్26 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారంలోని మోడల్ స్కూల్ ను చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డితో కలిసి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో ప్రిన్సిపల్ అజారయ్యను స్టాఫ్ సిబ్బంది,వారి బోధన విధానం,హాజరు రిజిస్టర్,పలు విషయాలపై చర్చించారు, మధ్యాహ్న భోజనం పరిశీలించి,మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యత గల భోజనాన్ని అందించాలని సూచించారు.అనంతరం ఆర్డీవో శేఖర్ రెడ్డి హాస్టల్ ను,హాస్టల్లో ఉన్న బాలికలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ లో క్లాస్ రూమ్ లో,డైనింగ్ హాల్లో,పరిసరాలు పరిశుభ్రతగా ఉండాలని తెలిపారు.హాస్టల్లో ఉన్న విద్యార్థుల పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు.వార్డెన్,వాచ్ మెన్లు ఎప్పుడైన అందుబాటులో ఉండాలని,నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు ఉంటాయి హెచ్చరించారు.ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ గురునాధరావు, ప్రిన్సిపల్ హాజరయ్య, విశ్రాంతి ఉద్యోగి కానుగుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు పట్టణంలోని ముడిగే ప్రాంతంలో చెక్ డాం నిర్మించాలి

**- కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.**



ఆలేరు జూన్ 26 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు వాగులో కొలనుపాక రోడ్డు లోని ముడిగే ప్రాంతంలో వాగుని జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా మల్లేశం మాట్లాడుతూ ఆలేరు పట్టణం లోని ముడిగే ప్రాంతంలో చెక్ డాం నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.గత సంవత్సరంలో నెలలకొద్ది వాగులో నీరు ప్రవహించినప్పటికీ వాగులో నీరు స్టోరేజ్ కాలేదని దీనివల్ల పట్టణంలోని రైతులకు నీటి సమస్య పరిష్కారం కాలేదని ఈ ప్రాంతంలో నీటిమట్టం పెరగకపోవడం వలన సాగు,తాగు నీటి సమస్య ఉందని అన్నారు.ప్రవహిస్తున్న నీరు వాగులో నిల్వ ఉండకపోవడం వలన యధావిధిగా కింది ప్రాంతానికి వెళ్లిపోయిందని ఈ ప్రాంతంలో స్టోరేజ్ కాలేదని ఆయన అన్నారు.గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపడుతున్నప్పటికీ ఈ ప్రాంతంలో రైతుల సమస్యను తక్షణ పరిష్కారం కోసం ఈ ప్రాంతంలో చెక్ డాం నిర్మించాలని ఈ ప్రాంతమంతా వ్యవసాయ భూములలో అనేక మంది రైతులు వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారని ల,గత సంవత్సరం సాగునీరుకు అనేక అవస్థలు పడ్డారని ఆయన అన్నారు.ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే వెంటనే కల్పించుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ ప్రాంతంలో చెక్ డ్యామ్ నిర్మాణం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.సిపిఎం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ.ఇక్బాల్,సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,నాయకులు మోరిగాడి రమేష్,వడ్డేమాన్ బాలరాజు,ఎంఏ.మతిన్,బర్ల సిద్దులు,కొరూటూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో తొలి బోనం

**- గ్రామ దేవతలైన అమ్మవార్లకు నైవేద్యం సమర్పణ**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 26(నిజం చెపుతాం)రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ దేవతలకు కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో తొలి బోనం సమర్పించే ఆనవాయితీలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని గ్రామ దేవతలకు తొలి బోనంతో నైవేద్యం సమర్పించారు. అమ్మవార్లకు కుమ్మర్లు సమర్పించే నైవేద్యంతో రాష్ట్రవ్యాప్తంగా బోనాల పండుగ ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు తాడూరు అంజయ్య,మేస్త్రి కార్యదర్శి తాడూరి బాల శంకర్,కోశాధికారి తాడూరి రాజ్ కుమార్, కుమ్మర సంఘం గౌరవ అధ్యక్షులు తాడూరి కిష్టయ్య,తాడూరు చంద్రయ్య,తాడూరి మల్లేష్,మరికొండ మల్లేష్,తాడూరు సత్యనారాయణ,తాడూరి పోచయ్య,చిన్నగారి కృష్ణ, కొలిచిలిమి మల్లికార్జున్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు పోతం శెట్టి వెంకటేశ్వర్లు,బర్రె జహంగీర్,సూర్వి శ్రీనివాస్ గౌడ్,పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నర్సింహా,మాజీ కౌన్సిలర్ తాడూరి బిక్షపతి,కైరం కొండ వెంకటేష్,వడిచర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్,వెల్దుర్తి రఘునాథ్ రత్నపురం బలరాంల,కుమ్మర సంఘం నాయకుడు సభ్యులు పాల్గొన్నారు.

# సాయి గూడెం పాల సంఘం చైర్మన్గా ఊదరి రాములు ఎన్నిక

ఆలేరు జూన్ 26 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం లో గురువారం నాడు పాల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.పాల సంఘం చైర్మన్ గా ఊదరి రాముల ఎన్నిక కాగా డైరెక్టర్లుగా కొండ చంద్రారెడ్డి, గంగదారి రాజు లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి భాస్కర్ రెడ్డి,డైరెక్టర్లు కొమ్మిడి లక్ష్మారెడ్డి,బీజని బాలరాజ్,బీజని సత్తయ్య,భేతి వెంకట్ రెడ్డి,బొడ్డు అయిలయ్య,బేతి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మరోమారు బెల్ట్ షాపుల పై స్పెషల్ డ్రైవ్

**- దొంగచాటుగా నిర్వహించే బెల్ట్ షాపులపై ఉక్కుపాదం**
**- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



మునుగోడు జూన్ 26 (నిజం న్యూస్): గ్రామాలలో అక్కడక్కడా దొంగచాటుగా బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహారించాలని పోలీసులకు మరోమారు సూచించారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మరోమారు గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఉక్కుపాదం మోపాలన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలు తెలుసుకోడానికి ఇటీవల పలివెల గ్రామంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పర్యటించిన సందర్భంలో పలువురు మహిళలు గ్రామంలో దొంగచాటుగా బెల్ట్ షాపులు నిర్వహిస్తు మద్యం అమ్ముతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు... గ్రామాలలో దొంగచాటుగా బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారని మీ దృష్టికి వస్తే వెంటనే సమాచారం ఇవ్వండని బెల్ట్ షాపులు నిర్వహించే వాళ్ళపైన కఠిన చర్యలు తీసుకుంటామని మాట ఇచ్చారు. ఈరోజు మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా మరో మారు బెల్ట్ షాపుల నిర్వహణపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని నిర్ణయించారు. మొదటగా మునుగోడు మండలంలోని గ్రామాల్లో ఎంతమంది దొంగచాటుగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారో జాబితా సిద్ధం చేయాలని పోలీసులను ఆదేశించారు. మద్యం ఎక్కువగా తీసుకోవడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ముఖ్యంగా యువత చెడు వైపు వెళ్లడానికి మద్యం కారణమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు నియోజకవర్గంలో యువత చెడు వ్యసనాలకు పాల్పడకుండా ఉండడానికే బెల్ట్ షాపుల నిర్మూల, గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలన ను కఠినంగా చేపడుతున్నామని అన్నారు బెల్ట్ షాపులు నిర్మూలించిన తర్వాత గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొందని ఆ వాతావరణాన్ని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లడానికి అనునిత్యం ప్రయత్నం చేస్తూనే ఉంటామన్నారు...

# పాల సంఘం చేర్మన్ గా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన గుడిపాటి

తుర్కపల్లి, జూన్ 26(నిజం చెపుతాం) : మండలంలోని వెలుపల్లి గ్రామంలో పాల సంఘం ఎన్నికలు నిర్వహించగా ఏకగ్రీవంగా మధుసూదన్ రెడ్డి ఎన్నుకున్నారు. వెంగు నరేష్,ఎన్నబోయిన బిక్షపతి లను డైరెక్టర్ లు గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.....నా పైన నమ్మకం తో




నన్ను మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకునందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి రైతు న్యాయం చేస్తాను అన్నారు. అనంతరం రైతులు, అభిమానులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రైతు భరోసా పూర్తి స్థాయిలో రైతులకు రాలేదు

### - రైతు భరోసా రైతులందరికీ వెంటనే అందించాలి

మోటకొండూరు: జూన్ 26(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా వేశామని రైతులను మోసం చేస్తూ..ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేస్తున్నాయి, కానీ ఏ ఒక్క రైతుకు కూడా పూర్తి స్థాయిలో రైతు భరోసా రాలేదు నాలుగు ఎకరాలు ఉంటే రెండు ఎకరాలకె పడ్డవి ఇలాగా రైతులను మోసం చేస్తున్నారు ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రైతులకు తక్షణమే పూర్తిస్థాయిలో రైతు భరోసా వేయాలని లేదంటే రైతులతో రైతు ధర్నా నిర్వహిస్తామని విలేకరుల సమావేశంలో తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల రవీందర్ మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాయిని రామచందర్ రెడ్డి బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిలు ఎగిడి కృష్ణ కొప్పుల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ పాన్నాల అంజిరెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి.ఋురాన్ బిఆర్ఎస్ మండల్ యువజన విభాగ అధ్యక్షులు బీసా కృష్ణంరాజు ఆలేరు నియోజకవర్గ యువజన విభాగ నాయకులు



జీవిలికపల్లి వెంకటేష్ బోట్ల శ్రీనివాస్ బొట్లపాడు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి మాజీ ఉపసర్పంచ్ బొట్ల నరసింహ గ్రామ శాఖ అధ్యక్షులు భూమండ్ల సుధీర్,పట్టణ వైస్ ప్రెసిడెంట్ భూమండల యాదయ్య పట్టణ యూత్ అధ్యక్షులు బోట్ల మహేష్,బిఆర్ఎస్ మండల నాయకులు బాల్ద లింగం,భూమండ్ల బీరయ్య,పన్నాల నవీన్ రెడ్డి,నాకిర్త ఉప్పలయ్య రేగు నాగులు,కొల్లూరి మైసయ్య బాల్ధ ఐలయ్య,గంధమల మధు,బోట్ల ప్రశాంత్,వంగపల్లి సురేష్,గాజుల దామోదర్,గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జ్ఞానము వెనుక పరిగెత్తితే విజయం తనంతట తాను మీ దరి చేరుతుంది





### - మాజీ మండల విద్యాధికారి ఎం.ఎస్.కృష్ణమూర్తి

చౌటుప్పల్,జూన్26 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోనిజిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1978-79 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరంలో అత్యద్భుత ప్రతిభను పదవ మరియు తొమ్మిదవ తరగతిలో ప్రదర్శించిన విద్యార్థులకు విద్యా, వికాస పురస్కారాలతో పాటు నగదు పురస్కారంను ఆంగ్ల భాష విద్వాంసులు మరియు విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి ఎం.ఎస్.కృష్ణమూర్తి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు వినయ,వివేక,వికాసంతో విద్యనభ్యసించి సౌశీల్యమును పెంపొందించుకోవాలని అన్నారు.ప్రభుత్వ విద్యకు పట్టాభిషేకం చేయడం కొరకు పిల్లల తల్లిదండ్రులు మరియు సేవా దృక్పథం కలిగిన పూర్వ విద్యార్థులు కృషి చేయాలని అన్నారు.జ్ఞానము వెనుక పరిగెత్తితే విజయం తనంతట తాను మీ దరి చేరుతుందని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.ఈ విద్యా వికాస పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమనకు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కర్నే శివకుమార్ సభాధ్యక్షత వహించారు.ఈ సభలో శివకుమార్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యుత్తమ విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని,అదేవిధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు డిజిటల్ విద్యా విధానములో విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని పేర్కొన్నారు.బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ చైర్మన్ మరియు పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీరాములు మాట్లాడుతూ.. విశ్లేషణాత్మక నైపుణ్యాలు, నిర్ణయాత్మక ఆలోచనలు,నవ కల్పనలు రూపుదిద్దుకోవడానికి కృత్రిమ మేధస్సు కన్నా మానవ మేధస్సును విద్యార్థులు పెంపొందించుకోవాలని గురువుల ఎడల పూజ్య భావమును కలిగి ఉండాలని విద్యార్థులకు తెలిపారు.2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన బొమ్మ గోని రామ్ చరణ్ కు"సిద్ధార్థి"పురస్కారంతోపాటు నగదు పారితోషికము,పదవ తరగతి వార్షిక పరీక్షలో బాలికల విభాగములో ఆంగ్లములో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన చేకూరి ఐశ్వర్యకు శ్రీ విద్యా పురస్కారము,నగదు పారితోషికము మరియు బడుగు రామస్వామి కమలమ్మ వికాస పురస్కారమును తొమ్మిదవ తరగతి వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన షేక్ అఫ్రీన్ కు నగదు పారితోషికమును అందజేస్తూ అభినందించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కళ్లెం అంజిరెడ్డి, కర్నాటి సత్యనారాయణ గౌడ్,చింతల కరుణాకర్ రెడ్డి,బొబ్బిళ్ళ వెంకటేశ్వర కుమార్,అంబటి ప్రమీల,లలిత,దొమ్మాట యాదగిరి రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు పత్తి పంటపై అవగాహన నిర్వహించారు

### - మండల వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ

మునుగోడు జూన్ 26 (నిజం న్యూస్): మునుగోడు మండలం కొరటికల్ గ్రామంలో పత్తిపంటల ను పరిశీలించినారు. ఈ సందర్భం గా మండల వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ మాట్లాడుతూ అంతర పంటలసాగు మరియు ఎరువులయాజమాన్య పద్ధతి గురించి తెలియచేసినారు. పత్తి పంటలో అంతర పంటలు సుస్థిర పంట సాగుకు, దిగుబడికి అంతర పంటల సాగును తప్పక చేపట్టాలి. పత్తిలో అంతర పంటలుగా సాళ్ళ మధ్య దూరాన్ని బట్టి రెండు లేదా మూడు వరుసలు పెసర,మినుము, సోయాచిక్కుడు మొదలగు పంటలను సాగు చేసుకోవచ్చును. కాయ తీసుకొన్న తర్వాత మిగిలిన అంతర పంటల మోళ్ళను అవశేషాలను భూమిలో సేంద్రియ ఎరువుగా కలియ దున్నుకోవచ్చు. అంతర పంటల సాగుతో ప్రధాన పంటకు మేలు చేసే మిత్ర పురుగుల సంఖ్య పెరగడమే కాకుండా, వాతావరణ ఒడుదుడుకుల నుండి కూడా కొంత రక్షణ లభిస్తుంది. పత్తిలో కంది పంటను కూడా నాలుగు ఆరు వరుసల పత్తికి ఒక వరుస చొప్పునచేసుకోవచ్చు. ఈ పద్ధతిని రైతులు ఎక్కువగానే ఆచరిస్తున్నారు.బిటి పత్తి సాగులో ఇటీవలి కాలంలో ఉధృతమవుతున్న గులాబి రంగు పురుగు, ఇతరపురుగుల నివారణకు పత్తి పంట కాలాన్ని ఎక్కువగా పొడిగించకుండా, జనవరి మధ్య కల్లా పూర్తి చేసి, జనవరి చివరలో లేదా ఫిబ్రవరి మొదటి పక్షంలోపు ఆరుతడి పంటలైన పెసర, మినుము, తెల్లనువ్వులులాంటి పంటను గాని సాగు చేసుకొంటే, రానున్న పంటలో గులాబి రంగు పురుగు ఉధృతి తగ్గడమే కాకుండా, పప్పుధాన్యాల సాగు వలన నేల సారవంతం, పంట మార్పిడి వలన పలు ప్రయోజనాలుకలుగుతాయి. కావున పత్తి తర్వాత ఆరుతడిపంటగా పప్పుధాన్యపు పంటల సాగు తప్పక చేపట్టాలి.సమగ్ర ఎరువుల యాజమాన్యం హైబ్రిడ్స్ (సంకర జాతి రకాలు) - పత్తి సాగు చేసే భూములలో ప్రతీ



సంవత్సరం ఎకరాకు 4 టన్నుల బాగా మాగిన పశువుల ఎరువు లేదా ఇతర సేంద్రియ ఎరువును దుక్కిలో చల్లి కలియదున్నాలి.సిఫారసు చేసిన భాస్వరం మొత్తాన్ని, సింగిల్ సూపర్ ఫాస్ఫేటు రూపంలో (150 కిలోలు) ఎకరానికి విత్తేముందు ఆఖరి దుక్కిలో వేసి కలియదున్నాలి లేదా విత్తిన 15రోజుల లోపు కూడా వేసుకోవచ్చు. బిటి హైబ్రిడ్లకు సిఫారసు చేసిన నత్రజని, పొటాష్ లను నాలుగు సమభాగాలుగా చేసి విత్తిన 20,40,60, 50 రోజులకు మొక్కల మొదళ్ళలో 7-10 సెం.మీ. దూరంలో పాదులు తీసివేయాలి. పై పాటుగా వేసే నత్రజని, పొటాష్ ను యూరియా, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ రూపంలో అందించాలి. ఎకరాకు రకాలకైతే ప్రతీసారి 25 కిలోల యూరియా, 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను 4 సార్లు హైబ్రిడ్లకు 20, 40,60, 80 రోజులకు అందించాలి. ఎక్కువ కాలం పత్తి సాగు చేస్తున్న భూములలో, ప్రత్యేకంగా వేరు తెగుళ్ళు ఆశించే భూములలో మాత్రం పంట మార్పిడితో పాటు, ఎకరాకు 200 కిలోల వేపపిండిని రెండు - మూడుసంవత్సరాలు వేయాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి టి. వెంకటేష్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు...

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి, జూన్ 26(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బోయిని సుజాత ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షురాలు బోరెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుల కనుకరాజు, బోయిని క్రాంతి, రామ్ రెడ్డి, బోయిని కైలాసం పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేద ప్రజలపై భారం పడకూడదు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

### - గ్రామాలకు దగ్గరగా ఉన్న వాగుల నుండి ఉచితంగా ఇసుక తీసుకునే విధంగా అనుమతులు ఇవ్వాలని అధికారులకు ఫోను

### - ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలకు మానవతా దృక్పథంతో తక్కువ ధరకే కంకర ను ఇవ్వాలని క్రషర్ యజమానులను కోరిన రాజ్ గోపాల్ రెడ్డి



మునుగోడు జూన్ 26 (నిజం న్యూస్): ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేద ప్రజలకి ఆర్థిక భారం పడకుండా చూడాలని క్రషర్ యజమానులను కోరారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని క్యాంపు కార్యాలయం లో మునుగోడు మండలానికి చెందిన పలు గ్రామాల కు చెందిన ఇందిరమ్మ ఇల్లులు మంజూరైన లబ్దిదారులు కలిసి స్థానికంగా వున్న వాగుల నుండే ఉచితంగా ఇసుకను తీసుకునే విదంగా అనుమతులు ఇప్పించాలని ఎమ్మెల్యే ని కోరారు. వెంటనే మైనింగ్ అధికారులు, కలెక్టర్ తో మాట్లాడి అనుమతులు ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే చెప్పిన విదంగానే అనుమతులు ఇస్తామని అధికారులు ఫోన్ లో తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమయ్యే కంకర (కాంక్రీట్ లో ఉపయోగించే చిన్న సైజు రాయి) ను తక్కువ ధరకు ఇవ్వాలని క్రషర్ యజమానులను సైతం కోరారు. మానవత దృక్పథంతో ఈ పని చేయండని ఎమ్మెల్యే కోరిన వెను వెంటనే క్రషర్ యజమానులు కూడా తమవంతుగా ధరలు తగ్గిస్తామని చెప్పారు.మరో వైపు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న సిమెంట్ పరిశ్రమల యజమానులతో కూడా మాట్లాడి ఇందిరమ్మ ఇల్లులు నిర్మించుకునే పేదవారికి తక్కువ ధరకు సిమెంటు లభించేలా ప్రయత్నిస్తాన ని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. గత పది సంవత్సరాలుగా పేదవారు సొంతింటి కలకు దూరంగా ఉన్నారని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేశామని ఆ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం వైపు నుండి వచ్చే నిధులతోపాటు, పేద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ఉచితంగా ఇసుక ఇవ్వడంతో పాటు, నిర్మాణానికి అవసరమయ్యే మెటీరియల్ కాస్ట్ తగ్గించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేకల ప్రమోద్ రెడ్డి, పాల్వాయి జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# పోస్టింగ్ ఒకచోట పనిచేసేది మరోచోట..

### - తలుపులు తెరుచుకోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల

### - సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్న రోగులు





వలిగొండ జూన్ 26 (నిజం చెపుతాం)పేరుకేమో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ తోపాటు సిబ్బంది వేరే మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయడం జరుగుతుంది. మండలంలోని వర్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయుర్వేద కేంద్రాన్ని కూడా కేటాయించడం జరిగింది. ఇక్కడ పనిచేస్తున్నటువంటి డాక్టర్ సబిత, ఫార్మసిస్ట్ రేణుక, అటెండర్ అబ్దుల్ అక్రమ్ లను భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి డిప్యూటేషన్ పైన పంపించడం జరిగింది. ముగ్గురికి ముగ్గురు వర్కట్పల్లి ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది గా నమోదవుతూ వేరే మండలంలోని ఆరోగ్య కేంద్రంలో పనిచేయడం చాలా దారుణం. వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయుర్వేద కేంద్రానికి విచ్చేసిన రోగులకు డాక్టర్లు, సిబ్బంది లేక తెరుచుకొని డోర్లు, ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. ఇక్కడ పనిచేసే సిబ్బంది ఆర్ఎం స్థాయిలో రికమండేషన్ చేయించుకొని వేరే మండలానికి డిప్యూటేషన్ పైన వెళ్లడం జరిగిందని సంబంధిత ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది ద్వారా సమాచారం తెలుసుకొని ఇట్టి విషయాన్ని బిజెపి వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ గురువారం మీడియాకు తెలియజేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పేద ప్రజలకు ఆయుర్వేద వైద్యం సులభతరం చేయడం కోసం ఎంపిక చేయబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆయుర్వేద కేంద్రాలు ఇవ్వడం జరిగింది. కానీ ఇక్కడ ఉద్యోగం పొంది, వేరే మండలంలో డిప్యూటేషన్ పైన పనిచేయడం సరికాదని ఆయన మీడియా ద్వారా డిఎంహెచ్ఓ కి తెలియజేయడం జరిగింది. తక్షణమే డీఎంహెచ్ఓ స్పందించి డిప్యూటేషన్ పైన వెళ్లినటువంటి సిబ్బందిని తిరిగి పోస్టింగ్ ఉన్న చోటికి పంపించాలని, లేనియెడల భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ, గ్రామ శాఖల ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ కార్యాలయం ముట్టడి చేస్తామని, అక్కడ కూడా న్యాయం జరగకుంటే కలెక్టర్ కార్యాలయం ముందట ధర్నా చేస్తామని ఆయన పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు నాగవెల్లి సుధాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, బూత్ అధ్యక్షులు రాజేశ్వర చారి, శ్రీశైలం, కార్యకర్తలు స్వామి, కుమారస్వామి, సాగర్, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# చిలుకూరు శ్రీనివాస్ నూతన షాపును సందర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ

### - మునగాల రమణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం,జూన్26,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుకూరి శ్రీనివాస్ ఇటీవల నూతనంగా లక్ష్మి బుక్ స్టాల్,లేడీస్ ఎంపోరియం,షాపులు ప్రారంభించారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ,మునగాల రమణారెడ్డి,షాప్ ను సందర్శించి పలు వస్తువులను కొనుగోలు చేసి శ్రీనివాస్,కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్,జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ బాలు నాయక్,అంతటి స్వామి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.





# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత

**- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**

హుజూర్ నగర్ జూన్ 26 నిజం చెపుతాం న్యూస్ పారిశుద్ధ్య కార్మికుల మెరుగైన ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు హుజూర్నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హుజూర్నగర్ పురపాలక సంఘం వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా టౌన్ హాల్ నందు మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బందికి మరియు సిబ్బందికి లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులచే హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ సమాజంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్వహించడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమైందని వారి ఆరోగ్యం పట్ల మున్సిపల్ శాఖ తీసుకుంటున్నటువంటి చర్యలు హర్షించదగిన వన్నారు. ఈరోజు 96 మంది మున్సిపల్ సిబ్బంది కి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్ పరీక్షల తో పాటు 45 మందికి థైరాయిడ్, కిడ్నీ మరియు కొలెస్ట్రాల్ ఇతర పరీక్షల నిమిత్తం సూర్యాపేట టీ హబ్ కు పంపినట్లు తెలిపారు. హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని దోమల నివారణ,




డ్రై డే కార్యక్రమాల్లో అనుక్షణం సహకరిస్తున్న లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆరవేణుగోపాల్,డి ఆరయశ్వంత్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్,సి హెచ్ ఓపద్మ, సుమిత్ర,పి హెచ్ ఎల్నార్జహాన్ బేగం, నర్సింగ్ ఆఫీసర్లు రత్న మేరీ, శివకుమార్ %బా%రమేష్, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాసు, విజయ శ్రీ, ప్రశాంతి, వరలక్ష్మి ఆశా కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

**- సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**
**- శాంతి భద్రతల పరిరక్షణ మరియు డ్రగ్స్ ను నివారించడంలో జిల్లా పోలీసుల కృషి అభినందనీయం**
**- జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్**



భద్రాచలం జూన్ 26 (నిజం చెపుతాంన్యూస్)భద్రాద్రి కత్తగూడెంజిల్లా:కొత్తగూడెం:అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి కొత్తగూడెం క్లబ్ వరకు భారీ ర్యాలీని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కొత్తగూడెం క్లబ్ లో భారీ సంఖ్యలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు మరియు స్థానికులను ఉద్దేశించి సమావేశాన్ని ఏర్పాటుచేసి మాదకద్రవ్యాల వలన కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ రోహిత్ రాజు,జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్,ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య,మరియు ఇతర అధికారులుపాల్గొన్నారు. అదేవిధంగా కొత్తగూడెం పట్టణ,పరిసర ప్రాంతాల్లోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముందుగా జిల్లా ఎస్పీ మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే చెడు పరిణామాలను గుర్తించాలని,గంజాయి,డ్రగ్స్ బారినపడి యువత తమ అమూల్యమైన జీవితాలను కోల్పోతున్నారని అన్నారు. యువత మంచి లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేయలే కానీ డ్రగ్స్ కు బానిసలుగా మారకూడదని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలను కేవలం యాంటీ డ్రగ్ డే వారోత్సవాలలో భాగంగా కాకుండా నిత్యం అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. మన జిల్లాను మాదకద్రవి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భావితరాలకు డ్రగ్ ఫ్రీ సమాజాన్ని అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వంటి ఇతర మాదా ద్రవ్యాలను విక్రయించినా, అక్రమ రవాణా చేసినా, వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించవలసిందిగా సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లా గా మార్చడంలో కృషి చేస్తున్న మన జిల్లా పోలీసు శాఖ కృషి అభినందనీయం అని తెలిపారు. గురువారం యాంటీ డ్రగ్ డే సందర్భంగా ర్యాలీకి హాజరైయన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు సే నో టు డ్రగ్స్ ఎస్ టు లైఫ్ నినాధంతో ప్రతిజ్ఞ చేస్తూ. మీ చుట్టూ ప్రక్కల ఉన్న వారికి అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా అధికారులుగా పనిచేస్తున్న మేము డ్రగ్స్ నకు సంబంధించి ఎలాంటి పరీక్షకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండి ఒక సరైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. గంజాయి లాంటి మహమ్మారిని నిర్మూలించడంలో దేశంలోనే నెంబర్ వన్ గా మన జిల్లా నిలుస్తుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎంతోమంది గంజాయి లాంటి డ్రగ్స్ మూలంగా తమ జీవితాలను కోల్పోకుండా జిల్లా ఎస్పీ సారథ్యంలో పోలీస్ శాఖ చేస్తున్న కృషి అనిర్వచనీయం అని ప్రశంసించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఎక్సైజ్ డిఎస్పీ కరంచంద్,బిల్లా సంక్షేమ అధికారిని లెనినా కుమారి, కొత్తగూడెం ఏఫ్ డి ఓ కోటేశ్వరరావు,కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారులు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

**- సీఐ చరమంద రాజు**

హుజూర్ నగర్ జూన్ 26 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పిఎస్అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హుజూర్నగర్ పట్టణంలో సిఐ చరమందరాజు ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగినది. రైస్ నివారణపై విద్యార్థులకు పౌరులకు అవగాహన కలిగే పోస్టర్స్ ను ఆవిష్కరించి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తుని దృఢంగా నిర్మించుకోవాలని సిఐ చరమంద రాజు తెలిపారు. ఈ కార్యక్రమం నందు మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, జడ్పీ పాఠశాల విద్యార్థులు తదితరులు



పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ వారు ఇచ్చిన రేటు కంటే అధిక మొత్తంలో "ఆశీలు"వసూలు

భద్రాచలం జూన్ 26( నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భక్తులను ఇబ్బందికి గురి చేస్తున్న ఆశీలు వసూలుదారుపై భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో కి ఫిర్యాదు చేసిన. యూత్ కాంగ్రెస్ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షుడు ఎడారి ప్రదీప్ కుమార్. భద్రాచల శ్రీ సీతరామచంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకునే భక్తులు చిన్న కారులు మరియు ఆటోల ద్వారా ఆలయానికి వెళ్లే దారిలో గ్రామపంచాయతీ ఆశీలు పాట ద్వారా ప్రభుత్వం వారు నిర్ణయించిన ధర 50/-రూ వసూలు చేయవలసి ఉండగా, 100/- రూపాయలు వసూలు చేస్తున్నారని విషయం యూత్ కాంగ్రెస్ వారి దృష్టికి రావడంతో గురువారం యూత్ కాంగ్రెస్ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులుఎడారి ప్రదీప్ కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ చింతిరేల సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో కి ఆశీలు



నిర్వాహకులపై ఫిర్యాదు చేయడం జరిగింది. భక్తుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్న ఆశీలు నిర్వాహకులపై త్వరితగతన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వారు ఫిర్యాదు ద్వారా ఇవ్వగలరని కోరడం జరిగింది.

# ఫార్చునర్ కారు లో 13 లక్షల గంజాయి పట్టివేత

**- ఎన్ఫోర్స్మెంట్ సీఐ రమేష్**
**- మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు జూన్ 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి మరియు అసిస్టెంట్ కమిషనర్ గణేష్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ తిరుపతి ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ సీఐ రమేష్ మరియు వారి సిబ్బంది మణుగూరు పట్టణ శివారులోని రథంగుట అర్బన్ పార్క్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా టయోటా ఫార్చునర్ కార్ లో ఆరుగురు వ్యక్తులు గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నారు. వీరి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్ లను, 21.5 కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ కు చెందిన షేక్ సమీర్, సయ్యద్ అబూబకర్, షేక్ ఫైసల్ (పరారీ లో ఉన్నాడు), ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పేరవంచ గ్రామానికి చెందిన తానంకి ప్రవీణ్, కోట హరీష్, షేక్ యశ్వంత్ కుమార్ లు గంజాయి మత్తుకు అలవాటు పడి, ముఠాగా ఏర్పడి ఒరిస్సాలోని మల్కారిగిని నుండి హైదరాబాదులోని పాతబస్తీకి గంజాయి తరలిస్తూ పట్టుబడినారు.




పట్టుబడిన గంజాయి విలువ 13 లక్షలు ఉంటుంది అని సిఐ సుంకర రమేష్ తెలిపారు. వీరిని స్థానిక ఎక్సైజ్ స్టేషన్ మణుగూరుకు తరలించి రిమాండ్ కు తరలిస్తున్నారని స్థానిక సీఐ రాజిరెడ్డి తెలిపారు. ఈ తనిఖీలలో కరీం, సుధీర్, వెంకటేష్, హనుమంత్రావు, హరీష్, ఉపేందర్, వీరబాబు పాల్గొన్నారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 నెంబర్ కు అందించాలని వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు.

# సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు

**- భద్రాచలం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టిన భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్**

భద్రాచలం జూన్ 26( నిజం చెపుతాం న్యూస్) పద్ధతి ప్రతిభ జిల్లా:భద్రాచలం పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను ఉపేక్షించేది లేదని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. గంజాయి,మద్యం,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై కొంతమంది యువత సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇకపై భద్రాచలం పట్టణంలో పోలీసు వారు అనుమానిత ప్రాంతాల్లో,గంజాయి హాట్స్పాట్స్ గా గుర్తించిన ప్రదేశాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. భద్రాచలం మీదుగా



వివిధ ప్రాంతాల నుండి ఎలాంటి నిషేధిత పదార్థాలు తరలి వెళ్లకుండా పగలు,రాత్రి తేడా లేకుండా పోలీసులు వాహన తనిఖీలు చేపట్టడంజరుగుతుందని అన్నారు.

# కార్యదర్శి పై ఫోన్ చేసి బెదిరించిన ధరావత్ సాయి

**- కార్యదర్శి పై ఫోన్ చేసి బెదిరించిన ధరావత్ సాయిపోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**



తిరుమలాయపాలెం జూన్ 26 నిజం చెప్పుతం న్యూస్,, విధి నిర్వహణలో ఉన్న పంచాయతీ కార్యదర్శు పై అనుచిత వ్యాఖ్యలు చేసి చంపుతానని బెదిరించిన వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలు ప్రకారం తిరుమలాయపాలెం మండలం బచ్చోడు తండా గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న గంజి విద్యాసాగర్ జూన్ 24న బచ్చోడు తండా గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, జాయింట్ కలెక్టర్ శ్రీజ, సూచన మేరకు ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించగా అదే గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారుడు భూక్య శ్రీను బేస్ మట్టం ఫోటో అప్లోడ్ చేసేందుకుపంచాయతీ కార్యదర్శి విద్యార్థి సాగర్ అక్కడికి వెళ్లగా అదే గ్రామానికి చెందిన ధరావత్ బుజ్జి అనే మహిళ అటుగా వెళ్తూ పంచాయతీ కార్యదర్శి తో దురుసుగా మాట్లాడి అనుచిత వ్యాఖ్యలు చేసుకుంటూ వెళ్ళగా మౌనంగా ఉన్న పంచాయతీ కార్యదర్శి తన పని తాను చేసుకుంటూ ఉండగా మరికొద్ది సమయంలో బుజ్జి కొడుకు ధరావత్ సాయి హైదరాబాద్ నుండి సెల్ ఫోన్ ద్వారా ఫోన్ చేసి పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్ తో మాట్లాడుతూ బండ బూతులు తిడుతూ నిన్ను చంపుతానని బెదిరించి అనుచిత వ్యాఖ్యలు చేయగా మనోవేదనకు గురైన పంచాయతీ కార్యదర్శి స్థానిక పోలీస్ స్టేషన్లో ధరావత్ సాయిపై ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు బచ్చోడు తండా వెళ్లి విచారణ చేపట్టిన పోలీసులు ధరావత్ సాయిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై అనుచిత వ్యాఖ్యలు బౌతికదా డులు సెల్ Oఫోన్లలో బెదిరించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కూచిపూడి జగదీష్ తెలిపారు. మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు అంతా విద్యాసాగర్ పై అనుచితి వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

# జిల్లా డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు సేవలు అమోగం

**- ప్రశంస పత్రాన్ని అందజేసిన ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్**

భద్రాచలం ,జూన్ 26 (నిజం చెపుతా%శీ%న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం:జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యావిధాన పర్యవేక్షణ, కళాశాలల మెరుగైన నిర్వహణ, మంచి ఉత్తీర్ణతా శాతానికి కృషి చేసినందుకు గాను జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు ను ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య ప్రశంసించారు. ఈ సందర్భంగా కమిషనర్ చేతుల మీదుగా జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను పెంచడానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి డిఐఈఓ చేస్తున్న కృషిని కమిషనర్ కృష్ణ ఆదిత్య కొనియాడారుజిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ గా,భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తూ రాష్ట్రంలోనే వృత్తి విద్య విభాగంలో భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమస్థానం సాధించడం లో డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు కృషి ఎనలేనిదని కమిషనర్ కృష్ణ ఆదిత్య పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలని ఆకాంక్షించారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల



ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి తోపాటు అధ్యాపకులు సంపత్ కుమార్ ,పద్మావతి,స్వరూప ,ఉమాలక్ష్మి ,ఆనంద్.బాబు ,బాలకృష్ణ ,శ్రీనివాసరావు ,రత్నం ,గరుడాచలం,భూక్యా మాన్ సింగ్,లక్ష్మి ప్రసన్న , హేమలత ,సోమేశ్ లు ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు కు శుభాకాంక్షలు తెలిపారు.


# కాంగ్రెస్ టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు పంగనామాలు పెట్టిన నీచచరిత్ర నీది కదా




**- చిల్లర పోస్టులు పెట్టడం సిగ్గుమాలిన పని**
**- కార్యకర్తల రెక్కల కష్టంతో కట్టుకున్న పార్టీ కార్యాలయాన్ని కబ్జా చేసిన చరిత్ర నిది**
**- పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా మండిపడింది**
**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పీరనాకి నవీన్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు జూన్ 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పైనా,పార్టీ శాసనసభ్యుడిపైన,మా పార్టీ నాయకులపైన చవకబారు పోస్టులుపెడితే సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ కట్టిన బడిలో చదివి కాంగ్రెస్ హయాంలో ఉద్యోగం పొంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ను చేసింది మర్చిపోయి మాట్లాడటం ని పరాకాష్టకు నంది అంటూ మా శాసనసభ్యుని ఇంటిముందు రోడ్డు గురించి మాట్లాడటానికి సిగ్గుండాలని ఎన్నికలకి ముందే రోడ్డు నిర్మిస్తుంటే ఎన్నికల కోడ్ అని చెప్పి పనులు ఆపించింది నువ్వు కదా అని ప్రశ్నించారు మూడు పదవులు వున్నా దమ్మున్న మొగోడివే బుగ్గ రోడ్డు,పాలటెక్నిక్,మనుబోతులపాడు రోడ్డు, లు క్యాబినెట్ హోదా వెలగబెట్టి మరిఎందుకు వేయించలేకపోయావో తెలపాలన్నారు ఎన్నికల ముందు హడావుడిగా నువ్వు పనికిరాని జీవో తో శిలాఫకాలు వేసి ప్రజలను మభ్యపెట్టాలని చుస్తే తగిన బుద్ధి చెప్పారు అలాంటి పెండింగ్ పనులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిధులు విడుదల చేయించి పనులు పూర్తిచేసిన ఘనత మా కాంగ్రెస్ ఎమ్మెల్యే ది ప్రజాప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలంలోనే పినపాకలో వందలకోట్లతో అభివృద్ధి పనులకోసం ఖర్చుచేశారన్నారు. నీ చవకబారు పోస్టులు ప్రజలు గమనిస్తున్నారని చెపుతూ 18 నెలల క్రితమే మీ కారు పార్టీకి,మీ రాజకీయానికి ప్రజలు పిండం పెట్టారన్న విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భువనగిరి శివ సైదులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కురపాటి సౌజన్య, శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు, మణుగూరు మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, మండల నాయకులు పెనుగొండ సాంబశివరావు, రహీం పాషా,సుబ్రహ్మణ్యం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# 17వ అంతస్తు నుంచి దూకి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆత్మహత్య.



రిలింగంపల్లి, జూన్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - బిల్డింగ్ పైనుంచి దూకి ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆత్మహత్య చేసుకున్నాడు. గచ్చిబౌలిలోని ఓ విద్యాసంస్థలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఢిల్లీకి చెందిన నిఖిల్ మదన్ (37) కు 9 నెలల క్రితమే పెళ్లయింది. ఆయన భార్య ప్రేరణ టీవీ చూస్తుండగా తను ఉంటున్న 17వ అంతస్తు బాల్కనీ నుంచి దూకి సూసైడ్ చేసుకున్నాడు. కాగా మదన్ మానసిక కుంగుబాటుకు చికిత్స తీసుకుంటున్నాడు. అదే ఆత్మహత్యకు కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





పటాన్ చెరు జూన్ 26(నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి దత్తాత్రేయ నగర్ కాలనీలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో 2 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి .హాజరైన స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా లో పర్యటించిన సింగరేణి డైరెక్టర్

**- గౌతమ్ పోట్రు, ఐఏఎస్**
**- స్వాగతం పలికిన సింగరేణి జిఎం దుర్గం రామచందర్**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మణుగూరు జూన్ 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో పికేఓసి -2 మరియు పికేఓసిట-4 ను సందర్శించి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మరియు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ముందుగా పీకే ఓసి టు సైట్ ఆఫీసు ప్రాంగణంలో డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు మొక్కలు నాటారు. అనంతరం పికేఓస్సి-2 గనిని సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా బొగ్గ ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. తర్వాత ఓస్సి-2 క్వారిలో కోల్ బెంచ్ సందర్శించి సంబంధిత అధికారులతో యంత్రాల పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే డ్రిల్ మెషిన్స్, షావేల్స్ భారీ యంత్రాల పని తీరుతో పాటు, షావేల్స్ ద్వారా బొగ్గ లోడింగ్ చేసే ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఓసిగ-4 ఉపరితల గనిలో పని చేయుచున్న సర్ఫేస్ మైనర్ భారీ యంత్రం ద్వారా జరుగు బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. బొగ్గ యొక్క నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయుటకు సరియైన చర్యలు తీసుకొనవలసినదిగా అధికారులకు సూచనలు చేశారు. అనంతరం జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏరియాలోని అన్నీ విభాగాల ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా యొక్క ఉత్పత్తి, ఉత్పాదకత మరియు రవాణా, ఉద్యోగుల సంక్షేమ, సిఎస్ఆర్ కార్యక్రమముల పై పవర్ పాయింట్ ప్రజ%శీ%టేషన్ ద్వారా సంబంధిత అధికారులు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు మాట్లాడుతూ... 2025-26 సంవత్సరపు ఏరియా నిర్దేశిత వార్షిక లక్ష్యమైన 115 లక్షల టన్నుల టార్గెట్ ను చేరుకొనుటకు అధికారులు, కార్మికులు, సూపర్ వైజర్లు సమిష్టి కృషితో, రక్షణ పరిధిలో పని చేస్తూ అధికోత్పత్తికి పాటు పడాలి అన్నారు.యంత్ర సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని యంత్ర సామర్థ్యంతో పాటు శ్రమ శక్తిని ఉపయోగించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకటన పెంపొందించాలని, దీనితో పాటు నిర్దేశిత 8 గంటల పనిని పూర్తి స్థాయిలో సద్వినియోగపరిచి ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడేలా చూసి సంస్థ పురోభివృద్ధికి సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని సూచించారు. దీంతో పాటు ఏరియాలోని సంక్షేమ కార్యక్రమాలు, హాస్పిటల్ సౌకర్యాలు, సింగరేణి హై స్కూల్, ఎంఎన్‌జిఓస్సి ల్యాండ్ అనుమతుల తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి పికేఓసి టి. లక్ష్మీపతి గౌడ్ ఏరియా ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్ పిఓ %-% మణుగూరు ఓసి టుశ్రీనివాస చారి మరియు కే చంద్ర శేఖర్ ఏజిఎం(ఐఈ) కే. వెంకట్ రావు డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్, డిజిఎం(ఫైనాన్స్) ఎం. అనురాధా ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరభద్రుడు ఓసి-2 మేనేజర్ సురేశ్ కుమార్ ఓసిప-4 మేనేజర్ రమణ రెడ్డి ఇంచార్జ్ సెక్యూరిటీ నాగ రమేశ్ ఎస్ఓ టు డైరెక్టర్ సుశీల్ కుమార్, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకరుడి మాటున శ్రీనివాసుడి లీలలు

**-అక్కడ శ్రీకరుడు ఇక్కడ శ్రీనివాసుడు**
**- మూడేళ్ళుగా ఇసుక అక్రమాలు రాజమార్గం**
**- జిల్లా అధికారుల మొదలు స్థానిక అధికారులు సైతం వారి గుప్పిట్లోనే !**
**- శ్రీనివాసుడికి భజన బృందాలుగా మారిన కొన్ని పత్రికలు...**





చర్ల జూన్ 25( నిజం చెపుతాం )శ్రీకరుడు అండదండలతో శ్రీనివాసుడి లీలలు చర్ల మండలంలో జోరుగా సాగుతున్నాయి.అమాయక ఆదివాసీలను అడ్డుపెట్టుకున్న శ్రీనివాసుడి ఇసుక అక్రమాలు అన్నీఇన్నీ కావనే చెప్పాలి.హైదరాబాద్ స్థాయిలో శ్రీకరుడు రింగ్ తిప్పితే నియోజకవర్గ స్థాయిలో శ్రీనివాసుడు రింగ్ తిప్పుతున్నాడనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.ఇందుకు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరుతూ తన పబ్బం గడుపుకుంటున్నాడనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.. ఇంతకీ ఆయన ఏ పార్టీనో రాజకీయ నాయకులకు అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియని పరిస్థితి .ఇక అంతటితో ఆగకుండా ఆ ప్రజా ప్రతినిధికి అంత ఇచ్చానని ఈ ప్రజా ప్రతినిధికి ఇంత ఇచ్చానని ఇక కొందరు ఎమ్మెల్యేలను తానే గెలిపించానని చెప్పుకుంటున్నట్లు వినికిడి.తాను పాల్పడుతున్న ఇసుక అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి కొందరు సీనియర్ విలేకరులమంటూ పబ్బం గడుపుకునే వారితో హాస్య కథనాలు రాపించుకుంటూ భుజాలు ఎగిరేసుకుంటున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి..అయితే అవి ఐదు పది కథనాలని ఆ జిమ్మిక్కులు ప్రజలందరికీ తెలుసనే చర్చ జరుగుతోంది.జిమ్మిక్కుల విషయాలు పక్కనపెట్టి అసలు విషయానికి వస్తే ఏజెన్సీ చట్టాలను నిలువునా పాతరేసిన శ్రీకరుడు శ్రీనివాసుడు తమ ఇసుక దందాను యథేచ్ఛగా సాగిస్తున్నారు

### 100 కోట్ల ఇసుక అక్రమాలు?...

గత మూడు సంవత్సరాలుగా ఇసుక ర్యాంప్ పేరిట గోదావరి పరివాహక ప్రాంతాల్లో తిష్ట వేసిన శ్రీనివాసుడు శ్రీకరుడి అండదండలతో 100 కోట్లకు స్కాం కు పథకం పన్నారు.అందులోభాగంగా పర్యావరణ అనుమతులు లేక నిలిచిపోయిన సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కింద పూడికతీత పేరిట డీ సిల్టింగ్ ఇసుక ర్యాంపులకు తెరలేపారు.అప్పటికి సొసైటీ ఇసుక ర్యాంపులు నడిపించిన అనుభవం ఉన్న శ్రీకరుడు, శ్రీనివాసుడు కలిసి రెండు మూడు కోట్ల రూపాయలు సరిపోవని ఏకంగా 100 కోట్ల రూపాయల స్కాం కు దారులు వెదికారు.ఇంకేముంది వారి పంట పండింది.ఏజెన్సీ చట్టాలు, గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పుకు విరుద్ధంగా డీ సిల్టింగ్ పేరిట దాదాపు 10 లక్షల క్యూబిక్ మీటర్లకు అనుమతులు తెచ్చుకుని తమ ఇసుక దందాను యథేచ్ఛగా సాగిస్తున్నారువారి అక్రమాలను ప్రశ్నిస్తూ వార్తలు రాస్తే ఎమ్మెల్యే,ఎంపీల అండదండలు ఉన్నాయని ఏం చేసుకుంటారో చేసుకోండి అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు.ఇక శ్రీనివాసుడు ఒక అడుగు ముందుకేసి ఓ ఎమ్మెల్యేను నేనే గెలిపించనని ఇప్పుడు కాకుంటే ఇంకెప్పుడు సంపాదించుకుంటామని బహిరంగంగానే ప్రకటించుకుంటున్నట్లు వినికిడి.... మరిన్ని వివరాలతో. రేపటి కథనంలో..

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు శస్త్ర చికిత్స చేయించిన కాంగ్రెస్ నాయకులు

**- మానవత్వానికి మరో ఉదాహరణ గురజాల గోపి**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి : మణుగూరు, జూన్ 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పరిధిలోగల వైయస్సార్ నగర్ గ్రామానికి చెందిన ఎం. రాములమ్మ (వయస్సు 40) కొంతకాలంగా గర్భసంచి వద్ద గడ్డలతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న ఆమెకు చికిత్స చేయించుకునే స్తోమత లేక, ఈ బాధను నిశ్శబ్దంగా భరిస్తూ వచ్చారు.ఈ విషయం కాంగ్రెస్ మహిళా సీనియర్ నాయకురాలు యం డి. షబానా కి దృష్టికి రావడంతో, ఆమె మణుగూరు కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి క్యాంప్ కార్యాలయానికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గురజాల గోపి,మానవతా దృక్పథంతో ఆ మహిళకు అండగా నిలిచారు.వారు కొత్తగూడెం పట్టణంలోని ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ శంకర్ నాయక్ ని సంప్రదించి, బాధితురాలి గర్భసంచి శస్త్రచికిత్సను విజయవంతంగా చేయించారు. ప్రస్తుతం రాములమ్మ ఆరోగ్యంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో రాములమ్మ కుటుంబ సభ్యులు గురజాల గోపి కి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు. "ఆయన సహాయం లేకపోయుంటే మా కుటుంబం ఏ పరిస్థితిని ఎదుర్కొనేదో ఊహించలేం," అని వారు కంటతడి పెట్టారు.ఈ ఉదంతం మరోసారి మానవత్వానికి, నాయకుల్లో బాధ్యతాయుతమైన దృక్పథానికి ప్రతిరూపంగా నిలిచింది.

# ఓసి విస్తరణ పై గ్రామ సభ

**- పాల్గొన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మణుగూరు జూన్ 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఓసి విస్తరణ లో భాగంగా మణుగూరు రెవిన్యూ గ్రామం భూసేకరణ కొరకు మణుగూరు హెచ్ ఓ కొమ్ముగూడెం కమ్యూనిటీ హాల్ నందు గ్రామ పెద్ద కంగాల భిక్షం అధ్యక్షతన గ్రామ సభ్యులు సున్నం మంగయ్య, చందా నాగేష్ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, (భూసేకరణ),యూనిట్ -2 పాల్వంచ ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి సమావేశం నందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టి. సుమ మణుగూరు ఓసి విస్తరణ భూసేకరణ ఆవశ్యకత, ప్రజాపయోగం గురించి గ్రామస్తులకు వివరించడం జరిగింది.ఈ ఓసి విస్తరణ లో భూమి కోల్పోతున్న నిర్వాసితులకు ఎకరానికి 22,50000/- లు రూపాయలు నష్టపరిహారం ఇస్తామని అదేవిధంగా, ఆర్ ఎన్ ఆర్ ప్యాకేజ్ 5.5 లక్షలు, గవర్నమెంట్ భూమిలో ఉన్న గిరిజనులకు పూర్తి ప్యాకేజ్, గిరిజనేతలకు 11లక్షల 25వేలు ఇస్తామని తెలియజేశారు. అర్హులైన భూనిర్వాసీత కుటుంబాలలో ఉన్న నిరుద్యోగులకు కనీష వేతనం తగ్గకుండా వారికి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇచ్చి ఓసి లో ఉపాధి కల్పిస్తారని తెలియజేసారు.అదేవిధంగా అట్టి భూమిపై ఏమైనా చెట్లు, బోరు, బావి, కట్టడాలు ఏమైనా ఉంటే సంబంధిత డిపార్ట్మెంట్ నుండి వాల్యుయేషన్ తెప్పించి అదనంగా ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా చెరువు పై ఆధారపడిన అర్హులైన మత్యాకారులకు కూడా ఆర్ఎన్ఆర్ ప్యాకేజ్ క్రింద 5.5 లక్షలు ఇస్తామని తెలియజేశారు.ఐటీయి విషయాలను గ్రామ పెద్దలు, గ్రామస్తులు క్షుణంగా ఎస్ డి సి చెప్పిన విషయాలను విన్న వెంటనే ఓసి విస్తరణకు మా భూములు ఇచ్చుటకు మేము పూర్తీ స్థాయిలో అంగీకరిస్తున్నాము అని అందరూ చేతులెత్తి సభాముఖంగా ఆమోదం తెలియజేస్తూ సంతకాలు చేసినారు.ఇట్టి గ్రామ సభ నందు మణుగూరు మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ నరేష్, ఎంపీడీఓ మణుగూరు, సింగరేణి అధికారులు,ఎస్ డి సి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నకిలీ బాబా అరెస్ట సిఐ బండారి రాజు



నిజాం చేపుతం న్యూస్ 26:ఇచ్చోడ టెక్నాలజీ రోజు రోజుకు ఎంత పెరుగుతున్న. ఇంకా కొందరు మంా ఢ్ న మ్మకాల పై ఆధారపడుతున్నారు. అయితే ఇలాంటి వారిని ఆసరా చేసుకొని కొందరు దొంగ బాబాలు వారి జీవితాలను చిన్నబిన్నం చేస్తున్నారు. ఇప్పటికే పలుచోట్ల ఫేక్ బావలు నిర్వాకం తెలుగులోకి వచ్చినవవే. అయితే ఇప్పుడు తాజాగా అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ లో ఒకే బాబా గుట్టు రట్టైంది. దీంతో.. ఆ నకిలీ బావను పోలీసులు అరెస్ట్ చేశారు. శ్రీహరి బండర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం. ఇచ్చోడ మండలంలోని కొకస్ మన్నూరు గ్రామానికి చెందిన షేక్ అహ్మద్ అమాయక ప్రజల బలహీనతని ఆసరా చేసుకుని వ్యాధులను నయం చేస్తానంటూ తాయతులు కట్టి బురిడీ కొట్టించేవాడని అన్నారు. దీంతో నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సిఐ బండారు రాజు తెలిపారు. ప్రజలు ఇలాంటి బాబాల మాటలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. మూడో నమ్మకాలు, మంత్రాలు, చేతబడులతో మోసం చేసే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం బురద బురదమయం



నిజం చెపుతాం న్యూస్ టుడే26,ఇచ్చోడ మండలం కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ లో బుధవారం సాయంత్రం 5:30 నుండి ఉదయం 6 గంటల వరకు భారీ వర్షం కురవడం వల్ల ఇచ్చోడ బస్టాండ్ బుర్ధమయంగా మారుతుంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ ను రీ ఓపెనింగ్ చేసి నెలలు గడుస్తున్న సరైన వసతి లేకపోవడంతో ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రయాణికులు దీంతో ఆర్టీసీ బస్సుసిబ్బంది డ్రైవర్స్ ఆటో డ్రైవర్స్, ప్రయాణికులు, వాపో పోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి నీటి నిలవకుండా,గుంతలను పూడ్చారని కోరుతున్నారుప్రజలు. అధికారులుకు ఎన్నిసార్లు చెప్పినా పట్టింపు లేకపోయింది. ఇకనైనా రాజకీయ నాయకులు దీనిని బాగు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# మత్తు జీవితాలను చిత్తూ చేస్తుంది




తలమడుగు జూన్ 26( నిజం చెపుతాం ప్రతినిధి ): మాదక ద్రవ్యలకు అలవాటు పడితే జీవితంలో ఆరోగ్య పరంగా ఆర్థికంగా నష్టపోతామని ఎస్సై రాధికా తెలిపారు గురువారం మాదక ద్రవ్యల నిరోధక దినోత్సవం పురస్కరించుకొని స్థానిక మండల కేంద్రం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులు విద్యార్థుల తో కలసి మాదక ద్రవ్యల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది గంజాయి ఇతర మత్తు పదార్థాలు తీసుకోవడంతో మానసిక స్థితి కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉ ంటుందని, మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలన్నారు. మత్తును మన జీవితం లోకి రాకుండా చూసుకోవాలని మత్తు లో జీవితాలు చిత్తు అయ్యో అవకాశం ఉందని అందువల్ల విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని ఆ దిశగా అడుగులు వెయ్యాలని తెలిపారు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు డ్రగ్స్‌ను తరిమేద్దాం ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దాం' అంటూ డ్రగ్స్ కు వ్యతిరేకం గా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లో విద్యార్థులతో కలసి పోలీస్ లు ఉపాధ్యాయులు నినాదాలు చేస్తూ గ్రామం లో గల ప్రధాన విధుల గుండా అవగాహన ర్యాలీలు తీశారు అనంతరం విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి వెంకట్ రావ్ ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి రాజేందర్ సుమలత పోలీస్ అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వామ్మో అది చిరుత పులి కాదు.. పెద్దపులి



నిజం చెబుతాం న్యూస్ టుడే 26,బోథ్ అడవులలో తిరుగుతున్నది చిరుతపులి కాదని పెద్దపులి అని ఫారెస్ట్ అధికారి ప్రణయ్ నిర్ధారించారు. ఐదు రోజుల క్రితం రఘునాథ్ పూర్ లేగ దూడ చచ్చిపోయి కనిపించిన విషయం తెలిసింది. దాన్ని చంపింది చిరుత పులిన లేదా పెద్దపులిన అని అనుకోవడానికి అధికారులు ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి పెద్ద పెద్దపులి కెమెరాకు చిక్కింది. దాని వయసు రెండేళ్లు ఉంటుందని ప్రణయ్ తెలిపారు. బోథ్ మండల కేంద్ర ప్రజలకు, ప్రతి గ్రామంలో ఉన్న ప్రజలందరూ అప్రమంతం ఉండాలని, అలాగే రైతులు ఒంటిగా పత్తి పొలంలోకి వెళ్లొద్దని, పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# ఆర్టీసీని బలోపేతం చేయండి

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**- టీజీఆర్టీసీ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్**

షాద్ నగర్ జూన్ 26 (నిజం చెపుతాం)బీ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ)ని మరింత బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆర్టీసీ సిబ్బందిని కోరారు. గురువారం శాసనసభ కమిటీ హాల్‌లో టీజీఆర్టీసీ పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ లక్ష్మీ కాంతారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ తాత మధు, మరియు శాసనసభ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైనా ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని గుర్తు చేశారు. ఈ పథకం అమలు కోసం 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 1045 కోట్లు, 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 3616 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.ఆర్టీసీని మరింత పటిష్టం చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని ఆయన ఆర్టీసీ అధికారులను, సిబ్బందిని కోరారు. 2014-2023 సంవత్సరాలకు సంబంధించిన ఐదు ఆడిట్ పారాలను కమిటీ ఈ సందర్భంగా సమీక్షించింది. ఆర్టీసీకి చెందిన సొంత స్థలాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ ఉన్నతాధికారులపై ఉ ందని, దీనిపై వారు చొరవ చూపాలని వీర్లపల్లి శంకర్ అన్నారు. అలాగే, ఆర్టీసీ సముదాయాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఖాళీ స్థలాలను లీజుకు ఇచ్చినట్లయితే, గడువు ముగిసేలోపు కొత్త



టెండర్లను పిలిచి ఆర్టీసీ ఆదాయాన్ని పెంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ స్పెషల్ సెక్రటరీ ఉదయ్ కుమార్, తెలంగాణ ఆడిట్ జనరల్ మాధవితో పాటు ఇతర ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం

మాడ్గుల జూన్ 26 (నిజం చెపుతాం):అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మండల పరిధిలోని కొల్కులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలను మండల కేంద్రంలోని కళాశాల అధ్యాపక బృందం, కొల్కులపల్లిలో ఉపాధ్యాయ బృందం వివిధ ఉపకరణాల సహాయంతో విద్యార్థులకు ఆవగాహనకల్పించారు. తదనంతరం మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణ వల్ల కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులు ప్లకార్డులతో మండల కేంద్రంలోని ప్రభుత్వ



జూనియర్ కళాశాల విద్యార్థులు,కొలకులపల్లిలో జిల్లా పరిషత్

ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాదకద్రవ్యాలువద్దు భవిష్యత్తు ముద్దు,దేశభక్తిని అలవర్చుకోవాలి మాదకద్రవ్యాలను నిర్మూలించాలనే సందేశంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ. బాలనారాయణ,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులుకె. శోభన్ బాబు,ఉపాధ్యాయులు వి. చంద్రశేఖర్,యం. ప్రభాకర్ రెడ్డి,నాగేష్,శేఖర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగం,ఉపాధ్యాయులు శివకుమార్,భూపతి, సీఆర్పి కజెలెందర్, అంగన్వాడి సూపర్వైజర్ జయమ్మ ఆయా పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలకు భూమి కేటాయింపులు చేయండి

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరిన ఎమ్మెల్యే మైపాల్ రెడ్డిలి**

పటాన్ చెరు జూన్ 26( నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం కోసం భూమి కేటాయించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను పటాన్ శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం సాయంత్రం సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్ తో చర్చించారు.ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ఇటీవల 200 కోట్ల



రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. స్కూల్ ఏర్పాటు కోసం పటాన్ చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలో గల సర్వే నంబర్ 69లో 20 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తోపాటు పాలిటెక్నిక్ కళాశాలకు శాశ్వత భవనం కోసం ఇదే సర్వే నంబర్ లో భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పాలిటెక్నిక్ కళాశాల తరగతుల కోసం తాత్కాలిక ప్రాతిపదికన పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు భవన నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడంతో భూమి కేటాయించిన వెంటనే పనులు ప్రారంభించవచ్చని పేర్కొన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య త్వరలోనే భూమి కేటాయింపులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు కృషి చేయాలి

**- మంత్రి జూపల్లి కృష్ణారావు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 26 (నిజం చెపుతాం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ సమర్థంగా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉ ందని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర గనుల, కార్మిక, ఉపాధి, పరిశ్రమల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పేదల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పారదర్శకంగా అమలు చేయాలనీ ఆదేశించారు. ఆయా శాఖల్లో సిబ్బంది కొరత ఉన్నచోట తాత్కాలిక భర్తీకి కలెక్టర్లు చర్యలు తీసుకోవచ్చని సూచించారు. భూభారతి చట్టం అమలుతో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇప్పటికే రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించినట్టు చెప్పారు. పాత ధరణి చట్టంతో భూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి అధికారులంతా కృషి చేయాలని సూచించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, అటవీ, రహదారులు తదితర శాఖల పనితీరును మంత్రులు సమీక్షించారు. ఆయా జిల్లాల కలెక్టర్ల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో వేగంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఆరు హామీల అమలు వివరాలను కలెక్టర్ వెల్లడించారు. నిర్మల్ జిల్లాలో మొత్తం 1.83 లక్షల మంది రైతులకు రూ.268.75 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. రూ.2 లక్షల వరకు రైతు రుణాలు ఒకేసారి మాఫీ చేయడంతో నిర్మల్ జిల్లాలో 71,565 మంది రైతుల రుణంగా రూ.658.61 కోట్లు మాఫీ జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్ టి సి బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా ఇప్పటివరకు జిల్లాలో 1.54 కోటి మహిళలు ప్రయాణించగా, వీటికి రూ.63.45 కోట్లు మహిళలకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. అలాగే గ్యాస్ సిలిండర్‌ను రూ.500కి అందిస్తూ 1.14 లక్షల మందికి లబ్ధి చేకూరిందని వివరించారు. పేదలకు మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీలో సహాయ పరిమితిని 5లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడం తో నిర్మల్ జిల్లాలో 7523 మందికి రూ.16.85 కోట్లు విలువైన వైద్య సేవలు అందాయన్నారు. గృహజ్యోతి పథకం కింద ఇంటికి ఉ చితంగా 200 యూనిట్ల విద్యుత్ అందిస్తూ 1.02 లక్షల కుటుంబాలకు జీరో బిల్లులు జారీ చేయడంతో రూ.38.62 కోట్లు సబ్సిడీగా అందించడం




జరిగిందన్నారు. నిర్మల్ జిల్లా అభివృద్ధి మార్గంలో నిరంతరంగా ముందుకు సాగుతోందని, ప్రతి ఒక్క పథకం నిరుపేద వర్గాలకు సమర్థంగా చేరాలనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందుసమీక్షకు హాజరైన మంత్రులకు జిల్లా కలెక్టర్ పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సమావేశానికి పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఎమ్మెల్సీలు దండే విఠల్, శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, వినోద్, పాయల్ శంకర్, కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా, వెంకటేష్ దోత్రే, కుమార్ దీపక్, ఎస్పీలు జానకి షర్మిల, అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు వద్దు - జీవితం ముద్దు



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 26(నిజం చెపుతాం)

నారాయణఖేడ్ పట్టణంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ గారి ఆదేశానుసారం గురువారం రోజు నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి గారి ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు ఎక్సైజ్,మున్సిపల్, విద్యాశాఖ తదితర శాఖల అధికారులు విద్యార్థులు అందరూ కలిసి తహసిల్దార్ గ్రౌండ్ నుండి రాజీవ్ చౌక్ వరకు ర్యాలీగా వెళ్లి పట్టణ ప్రజలకు యువతకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు ఎవరైనా డాగ్స్ సేవించినట్లయితే తమ దృష్టికి తీసుకురాగలరని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి ఫోన్ చేసి సమాచారం అందించవలసిందిగా డీఎస్పీ వెంకటరెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి, నారాయణఖేడ్ ఎక్సైజ్ సీఐ రఘునాథ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్,కంగ్టి సీఐ చంద్రశేఖర్ రెడ్డి, సిర్గాపూర్ ఎస్ హెచ్ఓ వెంకటరెడ్డి,కల్హేర్ ఎస్ఐ వెంకటేశం,మనూర్ ఎస్ఐ కోటేశ్వరరావు,నారాయణఖేడ్ ఎస్సై -2 మొగులయ్య, నాగల్గిద్దా ఎస్ఐ సాయిలు, పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు,జూనియర్ కాలేజీ సిబ్బంది గవర్నమెంట్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో జన్మదిన కానుకలుగా మొక్కలు పంపిణీ



**- తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి పంపిణీ**

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 26 (నిజం చెపుతాం)తపస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి తన కుమారుడు గురుచరణ్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం వలే ఆనవాయితీగాపాఠశాలలకు మొక్కలు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ప్రాథమిక మరియు ప్రాథమిక పాఠశాల జాజాపూర్ పాఠశాలలో మొక్కలు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కలే జీవానికి ప్రాణాధారమని వాటిని పెంచితేనే మనుగడ స్థిరంగా కొనసాగుతుందని తెలిపారు. తన కుమారుని జన్మదిన సందర్భంగా గత దశాబ్ద కాలంగా ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భారతి, పద్మజ ఉపాధ్యాయులు మధు, భాను ప్రకాష్ విజయ, లక్ష్మణ్, నిర్మల శశిరేఖ శ్రీదేవి మంగళ ప్రతాప్ నరసింహ, విశ్వనాథరెడ్డి, బాలకృష్ణ, గీత,రజిత, రఘు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల ఆకస్మిక తనిఖీ.



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 26 ( నిజం చెపుతాం) నారాయణపేట పట్టణంలో ఉన్న మైనారిటీ రెసిడెన్షియల్ కాలేజ్ (బాలుర) ను గురువారం జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఎం.ఏ. రషీద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కాలేజ్‌లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో విద్యకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల సిబ్బందితో సమావేశం అయ్యారు. అవసరమైన సూచనలు చేశారు. డిఎండబ్ల్యుఒ కాలేజ్‌లోని డైనింగ్ హాల్, డార్మిటరీ మరియు వంటగదిని పరిశీలించి, హెడ్ కుక్ మరియు హెల్పర్స్ కు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ టీఎంఆర్ ఈఎస్ మహ్మద్ సలీం, ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ అబ్దుల్ అలీం తో పాటు కళాశాల లెక్చరర్లు మరియు ఇతర స్టాఫ్ సభ్యులు హాజరయ్యారు.




# ఘనంగా గోల్కొండ బోనాల జాతర...



**- తెలంగాణ బోనాలు సంస్కృతి, ఐక్యతకు ప్రతీక...**
**- స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు పొన్నం, కొండా సురేఖ...**
**- ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు...**
**- అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీలు కవిత, విజయశాంతి, బిజెపి నేత మాధవి లత...**
**- భక్తజనసంద్రంగా మారిన గోల్కొండ కోట**

గండిపేట్, జూన్ 26 (నిజం చెపుతాం): గోల్కొండ జగదాంబికా, మహంకాళి అమ్మవార్లకు తొలి (నజర్) బోనాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం తరపున బంగారు బోనం పట్టు వస్త్రాలను అందజేశారు. లంగర్ హౌస్ లో నిర్వహించిన కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్, శ్రీలత రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, జోగిని నిషా క్రాంతి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు తదితరులు హాజరయ్యారు. ఇక్కడ ప్రభుత్వం తరపున బంగారు బోనంతో పాటు పట్టు వస్త్రాలను అందజేశారు. మంత్రి కొండా సురేఖ, జోగిని నిషా క్రాంతి తదితరులు బంగారు బోనాన్ని ఎత్తుకున్నారు. ఈ కార్యక్రమాన్ని



గోల్కొండ జగదాంబికా ఆలయ ట్రస్ట్ చైర్మన్ చంటిబాబు, ఈవో వసంత ఆధ్వర్యంలో నిర్వహించారు.

**- ఐక్యతకు ప్రతీక**

అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... తెలంగాణ బోనాలు మన సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఈ బోనంతో ఆషాడ బోనాలు ప్రారంభమైనట్లు తెలియజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదాలు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి కరుణ ప్రభుత్వంపై ఉండాలని, సీఎం రేవంత్ రెడ్డి మరింత సామర్థ్యంతో ప్రభుత్వ పథకాలను అమలు చేసే శక్తి ఇవ్వాలని కోరారు. కొన్ని వందల సంవత్సరాల నుంచి జంట నగరాల్లో వైభవంగా బోనాలను నిర్వహించె సంప్రదాయం కొనసాగుతుందని, గోల్కొండ జగదాంబికా అమ్మవారు ఎంతో మహిమగల తల్లి అన్నారు. జంట నగరాల్లో బోనాల నిర్వహణకు ప్రభుత్వం 20 కోట్ల రూపాయలను ముందే విడుదల చేసిందని, జగదాంబికా అమ్మవారి ఆశీస్సులు ప్రభుత్వంపై ఉండాలని ఆకాంక్షించారు. అందరూ సుఖశాంతులతో ఉండాలని అన్నారు. ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేసిందని, పోలీసులు అధికారులు సహకరించాలని కోరారు. రాష్ట్ర సర్కారు గతంలో కంటే మిన్నగా సౌకర్యాలు ఏర్పాటు చేసింది అన్నారు. గోల్కొండ జగదాంబికా అమ్మవారికి తొలి బోనం సమర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. నెలరోజుల పాటు జరిగే బోనాలకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అనంతరం స్పీకర్ మంత్రులు ప్రజాప్రతినిధులు బంగారు బోనం ఎత్తుకొని పట్టు వస్త్రాలతో ఊరేగింపులో పాల్గొని అమ్మవారి రథం లో ఉంచారు. అనంతరం గోల్కొండ కోటకు తీసుకెళ్లి జగదాంబిక అమ్మవారికి సమర్పించారు. ఈ క్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ శివసతులతో కలిసి డాన్స్ చేసి అందర్నీ ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్,



కమిషనర్ వెంకట్రావు, కార్పొరేషన్ లో చైర్మన్లు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రముఖుల పూజలు...**

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి, హైదరాబాద్ బిజెపి ఎంపీ కంటెస్టెంట్ అభ్యర్థి మాధవి లత గోల్కొండ కోటలోని జగదాంబిక, మహంకాళి అమ్మవార్లను దర్శించుకున్నారు. అమ్మవార్ల ఆశీర్వాదం ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు.

**బంగారు బోనం సమర్పణ...**

గోల్కొండ లోని చోటా బజారులో ఉన్న పూజారి అనంత చారి ఇంట్లో నుంచి జగదాంబికా అమ్మవారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లారు. అదేవిధంగా రిసాల బజార్ ప్రాంతానికి చెందిన, జగదాంబికా ఆలయ వృత్తి పనివారాల సంఘం సలహాదారు బొమ్మల సాయిబాబా చారి కుటుంబం శ్రీకాంత్ చారి, సురేష్ చారి, శివ చారి ఆధ్వర్యంలో మహంకాళి అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు. అదేవిధంగా పుస్తెలతాడు బహుకరించారు. రిసాల బజార్ నుంచి గోల్కొండ కోట వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. మహంకాళి అమ్మవారి ఉత్సవమూర్తులను భారీ ఐరావతం బొమ్మపై ఊరేగించారు. కేరళ నుంచి ప్రత్యేకంగా వాయిద్యకారులను పిలిపించారు.

**కుమ్మరులు 450 మందితో కలిసి అమ్మవారికి బోనాలు...**

గోల్కొండ కోట తొలి బోనం సందర్భంగా జంట నగరాలతో పాటు రంగారెడ్డి జిల్లా, వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు గోల్కొండ కోటకు తరలివచ్చారు. శివసతుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలతో లంగర్ హౌస్, గోల్కొండ కోట దద్దరిల్లింది. లంగర్ హౌస్ నుంచి సుమారు 32 ఫీట్ల భారీ తొట్టెలను గోల్కొండ కోటకు తరలించారు. వందలాది మంది కళాకారులు, పోతరాజులు అలరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులు ఏర్పాటు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం

**- ప్రారంభించిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణరావ్ ఎంపీ నగేష్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

తలమడుగు జూన్ 26( నిజం చెపుతాం ప్రతినిధి ) : తలమడుగు మండల కేంద్రం లో 1 కోటి 56 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావ్ ఎంపీ నగేష్ స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు అంతకు ముందుకు మొదటి సారి తలమడుగు మండల కేంద్రానికి విచ్చేసిన నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు నాయకులు మంత్రి జూపల్లి కృష్ణరావ్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్య వంతంగా జీవించాలని ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చెయ్యడం జరుగుతుంది అని తెలిపారు ఎంపీ నగేష్ మాట్లాడుతూ మండల వాసులకు ఇక నుండి ఆరోగ్య పరమైన ఇబ్బందులు లేకుండా ఈ నూతన ఆసుపత్రి ప్రజలకు ఉపయోగపడుతుంది అన్నారు స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నూతన ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించుకోవడం శుభ సందర్భం అని అలాగే ఆరోగ్య కేంద్రం చుట్టూ ప్రహరీ




గోడ నిర్మించాలని ప్రస్తుతం ఉన్న తహసీల్దార్ ఆఫీస్ శితిలవస్థలో ఉందని వెంటనే నూతన భవనం మంజూరు చెయ్యాలని తలమడుగు మండల కేంద్రం లో ప్రధాన రహదారి అధ్వనంగా ఉన్నందున వెంటనే ఆ పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని నూతన అలాగే మండలానికి సంబందించిన పలు సమస్య లను మంత్రి దృష్టికీ తీసుకెళ్లారు సానుకూలంగా విన్న మంత్రి సాధ్యమైనంత వరకు అన్ని సమస్యలు తీర్చే విధంగా నా వంతుగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో




మాజీ కేంద్రం మంత్రి వేణుగోపాల చారి ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఎమ్మెల్సీ విట్టల్ డీసీసీబీ చైర్మన్ భోజ రెడ్డి కలెక్టర్ రాజర్షి షా మాజీ కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి బారసా నాయకులు అభిరామ్ రెడ్డి జిల్లా స్థాయిమండల స్థాయి అధికారులు పలు పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీ

**- డ్రగ్స్, గంజాయి నివారణకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు**

జగిత్యాల, జూన్ 26 (నిజం చెపుతాం ).ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు , జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఐఏఎస్ గారు, జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అడిషనల్ కలెక్టర్ %ఎం% లత లు జండా ఊపి ప్రారంభించారు. ఈ యొక్క ర్యాలీ మున్సిపల్ పార్క్ నుండి మినీ స్టడియం వరకు నిర్వహించడం జరిగింది. మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి,యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సైన్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న చాలావరకు నేరాలు మత్తు పదార్థాలకు బానిస అయిన వారు చేసినవే అని మత్తు పదార్థాలు ఉపయోగించడం ద్వారా యువత తమ యొక్క ఉజ్వల భవిష్యత్తుని కోల్పోతున్నారని యుక్త వయసులో తెలిసి తెలియక వివిధ ప్రభావాల వల్ల చెడు అలవాట్లకు ఆకర్షితులు అయ్యే అవకాశం ఉంట్టుందని చెడు అలవాట్లను దూరం చేసుకొన మంచి అలవాట్లను ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి రాగలుగుతారని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ... సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు.తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు.ఈ విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారుఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం ను పురస్కరించుకొని డ్రగ్స్ కు యువత బానిస కావద్దు- బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు యువతకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ కళాబృందం జిల్లా లో ప్రతి గ్రామంలో అవగాహన



కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అనునిత్యం దృష్టిపెట్టాలని ప్రవర్తనలో మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలు అమ్మడం, సేవించడం రెండు నేరమని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని వివిధ శాఖల అధికారులతో కలిసికట్టుగా పని చేసి డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందని అన్నారు.

# మినీ ట్యాంక్ బాండ్ ను అభివృద్ధి చేయాలి..



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 26 (నిజం చెపుతాం)గురువారం ఉదయం కలెక్టర్ నల్ల చెరువు మినీ ట్యాంక్ బండ్ ను సందర్శించారు. పట్టణ ప్రజలు ఉదయం సాయంత్రం నడక తో పాటు కుటుంబంతో ఆహ్లాదంగా గడిపేందుకు మినీ ట్యాంక్ బండ్ వద్ద మరిన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ఇప్పటికే మంజూరు చేసిన పనులను చాలా ఆలస్యంగా పూర్తి చేస్తున్నారని త్వరగా పూర్తి చేయాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ డి. ఈ కి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి కలెక్టర్ వెంట ఉన్నారు.



# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 26 (నిజం చెపుతాం)గురువారం రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సేవ్ కు రాజీవ్ చౌరస్తా నుండి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వరకు సాగిన ఈ ర్యాలీ జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఐఏఎస్ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తో కలసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. విద్యార్థులతో కలిసి డ్రక్స్ ను వాడబోనని డ్రగ్స్ కు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసిన జిల్లా పోలీసు యంత్రాంగానికి సమాచారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి ,యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సంతకాలు చేశారు. డ్రగ్సుక వ్యతిరేకంగా ఉన్న పోస్టర్లను కలెక్టర్, ఎస్పీ గార్లు మరియు జిల్లాలోని అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..సరదా కోసం మొదలైన అలవాటు.. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు.తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే చెడు




పరిణామాలను గుర్తించాలని, గంజాయి, డ్రగ్ బారినపడి యువత అందమైన జీవితాలు కోల్పోతున్నారని, అన్నారు. యువత మంచి లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేయలే కానీ డ్రగ్ బానిసలుగా మారకూడదని అన్నారు. యువత పురోగతికి, భావి జీవితానికి అవరోధంగా నిలుస్తూన్న మాధకద్రవ్యాలను సమాజం నుండి సమూలంగానిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు.దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలై అనారోగ్యం పాలవుతూ బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా, ఎన్నో చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేస్తూ తమ చేతులారా భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, దానికోసమే ముందుగానే మత్తు పదార్థాలను నిర్మూలించి యువతను మత్తు




అనే మహమ్మారి నుండి కాపాడుకోవాలని సూచించారు. జిలాల్లో గంజాయి,డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలోని కళాశాలలో, పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని ఉపాధ్యాయులకు, యాంటీ డ్రగ్ కమిటీలకు, డయల్ 100,1908, పోలీస్ వారికి అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర్రావు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి ,డి. ఈ .ఓ అబ్దుల్ ఘని,వనపర్తి సిఐ, కృష్ణయ్య,కొత్తకోట సిఐ, రాంబాబు,స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్,సిసిఎస్ సీఐ, రవిపాల్, జిల్లా అధికారులు,పోలీస్ అధికారులు, మెడికల్ కళాశాల విద్యార్థులు, కళాశాల, పాఠశాల విద్యార్థులు, పత్రిక మీడియా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డిని కలిసిన అదనపు ఎస్పీ



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 26 (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ జిల్లా అదనపు ఎస్పీ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎన్.బి.రత్నం నేడు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణం లో శాంతిభద్రతలు కాపాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ప్రతాప్ రెడ్డి, లీడర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

**- దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 26 (నిజం చెపుతాం)ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను రెండు సార్లు మోసం చేసిందన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి గత ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే చిన్న చింతకుంట మండల కేంద్రంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే మొదటి విడతలోనే 65 ఇండ్లను చిన్న చింతకుంట మండల కేంద్రానికి ఇచ్చామని, చిన్న చింతకుంట మండల వ్యాప్తంగా 503 ఇండ్లను ఇచ్చామని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి, చిప్ప చేతికిచ్చిన ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్నామన్నారు, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనాస్, సన్న బియ్యం ఇస్తున్నామని



పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు.మొదటి విడతలో ఇల్లు మంజూరైన



వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.అనంతరం చిన్న చింతకుంట మండల కేంద్రంలో చాకలి సుగుణమ్మ, తెలుగు చింతకాయల బాలమ్మ గార్ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జియంఆర్.

# మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత




**- వి.రజని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 26 (నిజం చెపుతాం)మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు గురువారం పెద్దమందడి మండలంలోని గిరిజనుల సంక్షేమ వసతి గృహంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. ప్రతి కళాశాలలో డ్రగ్స్ ను నిర్మూలించడంలో భాగంగా విద్యార్థులతో కూడిన ప్రహరీ క్లబ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులతో డ్రగ్స్ తీసుకోమని డ్రగ్స్ ను నిర్మూలించడంలో బాధ్యత వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ రూపొందించిన డ్రగ్స్ వ్యతిరేక లఘు చిత్రాలను విద్యార్థులతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ పై వ్యతిరేకతను తెలియజేశారు. కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్స్ ఉత్తరయ్య, కృష్ణయ్య, సైకాలజిస్ట్ పుష్పలత, ఎం. ఈ. ఓ విష్ణు, ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, జల్వాని, గాయత్రి,పారా లీగల్ వాలంటీర్లు అహ్మద్, రాజేంద్ర కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.



# గంజాయి,మాదక ద్రవ్యాలు ఉత్పత్తి చేస్తే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 26 (నిజం చెపుతాం)గురువారం సాయంత్రం కలెక్టరే కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి నార్కోటిక్, నషాముక్త్ భారత్ సమన్వయ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంబంధిత శాఖల నుండి నివేదిక తీసుకోవడంతో పాటు బాధ్యతలను అప్పగించారు.మాదక ద్రవ్యాల సరఫరా పై పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ఉన్న క్యాంటీన్ లు, పాన్ షాప్ లు, వైన్ షాపులలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ నిఘా పెట్టాలని ఆబ్కారీ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని కళాశాలల్లో ఏర్పాటు చేసిన 222 యాంటీ డ్రగ్ కమిటీలను క్రియాశీలంగా మార్చి ప్రతి నెల మొదటి శుక్రవారం యాంటీ డ్రగ్ సమావేశాలు నిర్వహించి విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు జరిగే విధంగా చూడాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారిని ఆదేశించారు. కళాశాలల్లో నిర్వహించే యాంటి డ్రగ్ కమిటీ సమావేశాలకు జిల్లా అధికారులు హాజరు కావాలని, అప్పుడప్పుడు తాను సైతం హాజరు అవుతానని తెలియజేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనారోగ్యంతో



వచ్చే యువతను నిశితంగా గమనించి ఏమైనా మత్తు పదార్థాల అలవాటు ఉందా అనే విషయాలను కనుక్కోవాలని వైద్య శాఖ అధికారులను సూచించారు.పత్తి, జొన్న ఇతర పంటల సాగులో అక్కడక్కడ గంజాయి పండించే అవకాశాలు ఉంటాయని అందువల్ల వ్యవసాయ విస్తీర్ణాధికారులు గట్టి నిఘా ఉంచి అనుమానం వస్తే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.గర్భిణీలు కల్లు తాగటం వల్ల వారి ఆరోగ్యం పాడవడంతో పాటు దాని ప్రభావం పుట్టబోయే పిల్లల పై పడుతుందని అందువల్ల గర్భిణీలు కల్లు తాగకుండా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ 2017 నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 22 మాదకద్రవ్య కేసులు నమోదు అయ్యాయని 2025 సంవత్సరంలో 5 కేసులు నమోదు అయినట్టు తెలిపారు. ఇందులో వనపర్తి పట్టణంలో 2,గోపాల్ పేట మండల పరిధిలో 2, ఒకటి పెబ్బేరు లో నమోదు అయినట్లు తెలిపారు.మాదక ద్రవ్యాలు వినియోగించే వారిపై, సరఫరా చేసే వారిపై, గంజాయి పండించే వారిపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అధ్యాపకులతో పాటు తల్లిదండ్రుల పై ఉందన్నారు.పిల్లవాడు ఒంటరిగా ఉండటం, కళ్ళలో కళ్ళు పెట్టి మాట్లాడకపోవడం, కళాశాలకు తరచూ డుమ్మా కొట్టడం, అకస్మాత్తుగా కోపానికి రావడం, ప్రవర్తనలో మార్పులు వంటివి గమనిస్తే కౌన్సిలింగ్ ఇప్పించి కనిపెట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అదరపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య ఆర్డిఓ సుబ్రహ్మణ్యం ఉమాదేవి డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు ఎక్సైజ్ సూపరిండెంట్ బి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డిప్యూటీ డి.యం.అండ్ హెచ్.ఓ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఏదైనా ఒక స్కిల్స్ లో పట్టు సాధించాలి

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 26 (నిజం చెపుతాం)ప్రతి ఒక్కరూ ఏదైనా ఒక స్కిల్స్ లో పట్టు సాధించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పట్టణం లోని మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో ఉన్న మెప్మా కార్యాలయంలో ఆర్పీలకు (మహిళా సంఘాల సభ్యులకు ) మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో, సెట్విన్ సహకారం తో ఉచిత కంప్యూటర్ శిక్షణ అందజేస్తున్నారు.ఈ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న ఆర్పీలకు (మహిళా అభ్యర్థులకు )ఎమ్మెల్యే తన సొంత నిధులతో కంప్యూటర్ శిక్షణ మెటీరియల్స్ ను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చదువుతో పాటు అదనంగా ఏదైనా ఒక స్కిల్స్ లో నైపుణ్యం కలిగి ఉండాలని,పిల్లలకు కూడా చదువుతో పాటు ఏదేని నైపుణ్య శిక్షణ ఇప్పించాలన్నారు. రానున్న రోజుల్లో మహిళా సంఘాల



నిర్వహణ కంప్యూటరీకరణ జరిగే అవకాశం ఉంటుందని, ఒకవేళ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల డాటా కంప్యూటరీకరణ చేస్తే మన మహబూబ్ నగర్ మహిళా సంఘాల సభ్యులు వెనుక పడకూడదని భావించి, మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో, సెట్విన్ సహకారం తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే మహిళా పొదుపు సంఘాల నిర్వహణ కంప్యూటరీకరణ జరిగుతుందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, సెట్విన్ విజయ్ కుమార్, ఫ్యాకల్టీ రోజారాణి తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ మహమ్మారి నుండి దేశాన్ని కాపాడుకుందాం



- ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ రేడియో సందేశం
- పాఠశాల,కళాశాల విద్యార్థులలో అవగాహన పెంచాలి
- డ్రగ్స్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరణ
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 26 (నిజం చెపుతాం)గురువారం "అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవ%శీ% సందర్భంగా ఆయన వనపర్తి వి జె ఎం ఎస్ఆవాజ్ 90.4 ఎఫ్ఎం కమ్యూనిటీ రేడియోలో తమ సందేశాన్ని అందజేశారు.ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రోడ్కాస్టింగ్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ రేడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన కార్యక్రమం "నషా ముక్త్ భారత్ అభియాన్" ఈ కార్యక్రమాన్ని రేడియో సమన్వయకర్త ఏకే ఖమర్ రహమాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భారతదేశం ప్రస్తుతం వివిధ జనాభా వర్గాలలో పెరుగుతున్న మాదకద్రవ్యాల దుర్వినియోగంతో గణనీయమైన సవాలను ఎదుర్కొంటుంది ఈ క్లిష్టమైన సమస్యకు ప్రతిస్పందనగా రేడియో విజె ఎం ఎస్ ఆవాజ్ వనపర్తి 90.4ఎఫ్ఎం సమగ్ర అవగాహన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. మా ప్రాథమిక లక్ష్యం తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పాఠశాలలకు మరియు కళాశాలలకు వెళ్లే విద్యార్థులు పురుషులు మరియు మహిళలు కార్మిక వర్గం మరియు అన్ని ఇతర సమాజ సభ్యులకు మాదకద్రవ్యాల దుర్వినియోగం యొక్క తీవ్రమైన మరియు హానికరమైన ప్రభావాల గురించి అవగాహన కల్పించడం మరియు సున్నితత్వం కల్పించడం.మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రోడ కాస్టింగ్ రేడియో ఆదేశాల మేరకుఈ కార్యక్రమాన్ని వారానికి రెండు రోజులు ప్రసారం చేయవలసిందిగా ఆదేశాలు మరియు శ్రోతలు వినడమే కాకుండా మాట్లాడేవారు మా రేడియో స్టేషన్ నందు సంప్రదించగలరుఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, సుధారాణి, ఏ హెచ్ టి యు ఎస్సై,అంజద్, రేడియో సమన్వయకర్త, ఏకే ఖమర్ రహమాన్, సామాజిక కార్యకర్త కోళ్ల వెంకటేష్, కళాకారుడు, దప్పు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే యెన్నం..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 26 (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన జి.అరుణ అనారోగ్యం తో బాధపడుతూ, హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేల విలువైన ఎల్ఓసి లెటర్ ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి రోగి యొక్క కుటుంబ సభ్యులకు మహబూబ్ నగర్ పట్టణం లోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, నాయకులు బొట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ బియ్యం పంపిణీ విజయవంతం

తంగళ్లపల్లి, జూన్26, (నిజం చెపుతాం)తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం అందించిన రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతమైందని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నలువాల రవీందర్ రెడ్డిలు గురువారం వెల్లడించారు. మండలంలో మొత్తం 34 రేషన్ షాపులు ఉన్నాయని, 14,446 రేషన్ కార్డు దారుల ద్వారా లబ్ధిదారులు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు. 13,372 క్వింటాళ్లు బియ్యం కూడా వచ్చిందని, జూన్, జూలై, ఆగస్టు మూడు నెలలకు గాను మొత్తంగా 93% పంపిణీ జరిగినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం సన్న



బియ్యం పంపిణీ చేయడంతో ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఆసక్తిగా తీసుకెళ్లారని తెలిపారు.

# నైనీ బ్లాక్ కోల్ ప్రాజెక్టు కోసం,ప్రత్యేక రిక్రూట్ మెంట్ నిర్వహించాలి..



రామగుండం జూన్ 26, (నిజం న్యూస్) సింగరేణి సంస్థ ఇటీవల జారీ చేసిన నైని ఎస్ అండ్ పిసి(ఎస్%ి% పీ సి) సర్క్యులర్‌ను రద్దు చేసి,నైని బ్లాక్ కోల్ ప్రాజెక్ట్ కోసం ప్రత్యేక రిక్రూట్ మెంట్ నిర్వహించాలని, సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ఐఆర్ఎస్ కి లేఖ ద్వారా కోరిన ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్.ముందుగా నైని బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి విజయవంతంగా ప్రారంభమైన సందర్భంగా ఐ ఎన్ టి యు సి తరఫున అభినందించిన జనక్ ప్రసాద్,ఈ ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణలో పని చేస్తున్న సెక్యూరిటీ సిబ్బందిని ఒడిశాలోని నైని ప్రాజెక్టుకు బదిలీ చేయడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన కుటుంబ బాధ్యతలు,పిల్లల విద్య, వృద్ధుల సంరక్షణ వంటి అనేక అంశాల మధ్య తెలంగాణ ప్రాంతంలోనే, సంవత్సరాలుగా శ్రద్ధగా పని చేస్తున్న పర్మినెంట్ సిబ్బందిని ఈ విధంగా దూర ప్రాంతాలకు బదిలీ చేయడం అన్యాయమని తెలిపారుగత దశాబ్దకాలంగా ఎస్ %ి% పిసి విభాగంలో..కొత్తగా నియామకాలు జరగకపోవడం వల్ల, ఇప్పటికే సిబ్బంది కొరత ఏర్పడిందని,ప్రస్తుతం ఔట్ సోర్సింగ్ ద్వారా.. కార్యకలాపాలు కొనసాగిస్తున్న దుస్థితిని ఆయన గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో,నైని బ్లాక్ కోల్ ప్రాజెక్ట్ కోసం,ప్రత్యేక రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించి,ప్రాజెక్టుకు ప్రత్యేక భద్రతా బలగాన్ని ఏర్పాటు చేయాలని, ప్రస్తుత సిబ్బందిపై మరింత భారం మోపకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చర్యలు చేపట్టాలని ఐఎన్టియుసి వంతెనగా విజ్ఞప్తి చేసింది.ఉద్యోగుల సంక్షేమాన్ని కాపాడేలా,సంస్థ కార్యకలాపాల సమర్థతకు భంగం కలగకుండా మానవీయ దృష్టితో నిర్ణయం తీసుకుంటారని తమకు నమ్మకముందని జనక్ ప్రసాద్ లేఖలో పేర్కొన్నారు.

# విద్యార్థులకు 2500/- విలువ చేసే ఎక్సమ్ పాడ్స్ అందచేత

ఏటూరు నాగారం జూన్ 26 (నిజం చెపుతాం): ఏటూరునాగారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ దయానంద్ ఈ రోజు తన పుట్టిన రోజు సందర్భంగా, అంబేద్కర్ పాఠశాలలో 50 ఎక్సమ్ పాడ్స్, చిన్నారులకు బిస్కెట్స్ పాకెట్స్ అందించారు. పేదల భవిషత్తు మారాలంటే చదువు ఒక్కటే మార్గం అని, ప్రతి ఒక్కరూ గొప్పగా చదువుకొని, ఉన్నత ఉద్యోగాలు తెచ్చుకొని అందరికి ఆదర్శం గా నిలవాలని అన్నారు.. ఈ కార్యక్రమం లో ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, మహమ్మద్ ఖాజా పాషా, మహమ్మద్ మున్నా, జూపక పవన్, కుడుదుల సంతోష్, రెడ్డి రామ్, రెడ్డి రాజు, జగజంపుల శ్రవణ్, అరవింద్, పాఠశాల ఉపాధ్యాయుల పాల్గొన్నారు.



# ప్రమాదంలో గాయపడిన ప్రైవేట్ టీచర్ కు టి పి టి ఎఫ్10.000 రూ. ఆర్థిక సాయం..

రామగుండం జూన్ 26, (నిజం న్యూస్) శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రైవేట్ టీచర్ వేముల వెంకటేశ్ కి ఇటీవల ప్రమాదవశాత్తు వుడ్ కట్టర్ మిషన్ తగిలి,రెండు కాళ్లకు ఫ్యాక్చర్ అయినవి విషయం తెలుసుకున్న టిపిటిఎఫ్ బృందం వారి స్వగృహ%శీ% ముదిగొండ మండలం కమలాపురంలో కలిసి, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని,తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 10,000 రూ.ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు మాట్లాడుతూ... గాయపడిన వెంకటేష్ త్వరగా కోలుకోవాలని, అన్నారు. ఎల్లప్పుడూ,ప్రైవేట్ టీచర్స్ కు సేవ చేసే విషయంలో టిపిటిఎఫ్ ఎల్లప్పుడూ, ముందుంటుందని, ప్రతి ప్రైవేట్ టీచర్ టిపిటిఎఫ్ సభ్యత్వం టీసుకోవాలని అన్నారు.ప్రతి జిల్లాలను ప్రవేటు ఉపాధ్యాయులకు టిపిటిఎఫ్ అండగా ఉంటుందని తెలియజేశారు.తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజేష్ యాదవ్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామారావుని జిల్లా కమిటీ మండల కమిటీ సభ్యులను పేరుపేరునా అభినందించినారు. జిల్లాలోని ప్రైవేట్ టీచర్ అందరూ



రామారావుకి మద్దతిస్తూ..అందరి సమస్యలు తన సమస్యగా భావించి,సేవ చేయడంలో ముందుంటారని తెలియజేశారు.కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి,టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులుకొరకొప్పు రామారావు,ఉపాధ్యక్షులు అక్షయ సింగ్ చౌహాన్, టి.దేవిడ్,ఈ.సురేష్, మండలబాధ్యులుబి.నాగబిక్షం మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ మాటలు నమ్మొద్దు..

రామగుండం జూన్ 26, (నిజం న్యూస్) రామగుండం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్, తాజా మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి..రామగుండం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తాజా మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ...రామగుండం నియోజకవర్గానికి సంబంధించి టిఆర్ఎస్,బిఆర్ఎస్ చోటా,మోటా నాయకులు శ్రీరామరక్షా అనే కార్యక్రమం చేపట్టి,మళ్లీ ప్రజలందరినీ మోసం చేయడానికి ఒక కొత్త నాటకాన్ని సృష్టిస్తూ..మళ్లీ మన రామగుండంలో తిరుగుతున్నారు.దీనిని ప్రజలందరూ గమనించాలి.మళ్లీ..మున్సిపల్ ఎలక్షన్లు వచ్చేసరికి ఏదో ప్రజల మీద బాగా ప్రేమ ఉన్నట్టు,ప్రేమను వల్కబోసి తప్పుడు ప్రచారాలతో.. మళ్లీ ప్రజల దగ్గరికి వస్తున్నారు. ప్రజలందరూ, గమనించాలని కోరుతున్నాను.ఈ నాయకులు కొత్త,కొత్త మాటలు చెబుతున్నారు.10 సంవత్సరాలు ఈ తెలంగాణ రాష్ట్రం ఏలినట్టి నాయకులు,నిన్న ఎలుకలపల్లి సమీపంలో శ్రీరామరక్ష అనే కార్యక్రమం చేపట్టి,ఎలకలపల్లి పరిస్థితి ఎలా ఉంది,ఇక్కడ నీళ్లు ఎట్లా ఉండే,రోడ్లు ఎట్లా ఉండే,డ్రైనేజీ ఎట్లా ఉండే అని చెప్తా ఉన్నాడు.ఆ నాయకుడికి... "ఎలుకలపల్లి అనే విలేజ్ కి ఒక్కటూ వీలర్ కూడా వెళ్లలేని పరిస్థితి ఉండేది."మా ప్రియతమ నాయకులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ వచ్చిన తర్వాత,లక్ష్మీపురం నుండి, ఎలుకలపల్లి వరకు,డబుల్ రోడ్డు వేసిన



సందర్భాన్ని ఎలుకలపల్లి ప్రజలందరూ గమనించాలి.అభివృద్ధిని చూసి తట్టుకోలేని కొందరు నాయకులు ఈ ప్రచారాలు చేయడం మానుకోవాలని, నాయకులారా..మీ తప్పుడు మాటలు..మీ తప్పుడు ప్రచారం ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.అభివృద్ధి ప్రదాత అభివృద్ధికి మారుపేరు. అభివృద్ధికి చిహ్నం మా రామగుండం ముద్దుబిడ్డ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అని,మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాల్వ లింగస్వామి,దీటి బాలరాజు,గట్ల రమేష్, నాయకులు దాసరి విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# బుధరావుపేట సబ్‌సెంటర్ ఆధ్వర్యంలో వజీనేపల్లి మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్‌లో మెడికల్ క్యాంప్





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ జూన్ 26(నిజం న్యూస్)బుధరావుపేట సబ్‌సెంటర్ పరిధిలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్ (వజీనేపల్లి) లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి గారి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది.ఈ మెడికల్ క్యాంప్‌లో స్కూల్ విద్యార్థులకు సాధారణ జలుబు, దగ్గు, చర్మ వ్యాధులు, అలర్జీ మరియు ఇతర చిన్నపాటి ఆరోగ్య సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ "వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఈ కాలంలో జలుబు, దగ్గు, జ్వరం, వాంతులు, విరేచనాలు, అలర్జీలు ఎక్కువగా కనిపించే అవకాశం ఉంది. కనుక ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. తినే ముందు, తిన్న తర్వాత, బాత్రూం వాడిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవాలి. పొడి దుస్తులు ధరించడం మంచిది." అని సూచించారు.ఆరోగ్య విద్యలో భాగంగా, విద్యార్థులకు దోమల వల్ల వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా వంటి వ్యాధులపై అవగాహన కలిగించారు. అలాగే కాలుష్యమైన ఆహారం, నీటివల్ల వచ్చే టైఫాయిడ్, పసినికిరోగాలు, జాండిస్ వంటి వ్యాధుల నివారణకు పరిశుభ్రమైన నీరు, వేడిగా ఉన్న ఆహారం తీసుకోవాలని తెలిపారు.అనంతరం విద్యార్థుల మెస్, వంటగదిలో వాడే కూరగాయలు, వాటర్ ఫిల్టర్ పరిసరాలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, జ్యోతి, ఆశా వర్కర్ జ్యోతి, స్కూల్ ప్రిన్సిపాల్ జయశ్రీ, నర్సింగ్ ఆఫీసర్ శిరీష మరియు సిక్ లీడర్స్ పల్లవి, అక్షయ, రిషిత, అక్షిత, నందిత తదితరులు పాల్గొన్నారు.

# కిరాణం అండ్ జనరల్ స్టోర్ ను ప్రారంభించిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 26(నిజం న్యూస్) వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ - వెంకట్ లు నూతనంగా వారాహి కిరాణం అండ్ జనరల్ స్టోర్ ను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కులాలకు చెందిన వారు వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి మరియు చెన్నారావుపేట



మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా నాయకులు వావిల్ల ప్రసాద్, బండి వెంకట్, నర్సంపేట మండల ఉపాధ్యక్షులు భేతి విశ్వబంధు(భాస్కర్), పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన ఉండే కోటి మహేష్






జడ్చర్ల మే 26, (నిజం చెపుతాం ) మండల పరిధిలో గురువారం నసురుల్లాబాద్. గ్రామంలో. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల.విద్యార్థులకు ఉండే కోటి మహేష్.సొంత ఖర్చులతో స్కూల్ బ్యాగులు ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేశారు మండల పరిషత్ . పాఠశాలకు. బ్యాగులు మహేష్ . కాంప్లెక్స్ ప్రధాన ఉపా ధ్యా య ు ు ు ల ు అన%శీ%తప్ప . హరీష్. స్థానిక ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారుతి నారాయణ. చర్లపల్లి హెడ్మాస్టర్. సత్యనారాయణ. విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా. ఉండే కోటి మహేష్. మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన వసతులను కల్పిస్తానని మంచి విద్యను అభ్యసించి అధిక మార్కులు సాధించి. మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. పాఠశాల ఉపాధ్యాయుల బృందం. గ్రామ పెద్దలు యువకులు విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్రూం ఇళ్లలో అక్రమంగా ఉంటున్న వారిని ఖాళీ చేయించండి

### - ఎర్రగుట్టతో సహా అనధికారికంగా ఉంటున్న వారిని బయటకు పంపండి

జడ్చర్ల మే 26, (నిజం చెపుతాంజడ్చర్లలో కొత్తగా 1000 ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టండిఅర్హులైన జడ్చర్ల పట్టణ పేదలను గుర్తించి వారికే కేటాయించండిప్లాట్లు కోల్పోయిన పేదలకు కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వండిడబుల్ బెడ్రూంల కోసం డబ్బులు తీసుకున్న వారి గల్లా పట్టి అడగండిడబ్బులు వెనక్కి ఇవ్వకపోతే పోలీస్ కేసులు పెట్టండిఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకర జడ్చర్ల, జూన్ 26: జడ్చర్ల పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లలో ఎలాంటి కేటాయింపులు లేకుండా ఉంటున్న వారందరినీ ఖాళీ చేయించి వాటన్నింటినీ అర్హులైన వారికి అధికారికంగా కేటాయించడానికి చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బీఆర్ఎస్ నేతలకు లక్షల రుపాయలు ఇచ్చి ఈ ఇళ్లను అక్రమంగా కొనుగోలు చేసిన వారు తాము డబ్బు ఇచ్చిన వారి గల్లాలు పట్టుకొని వాటిని తిరిగి వసూలు చేసుకోవాలని, వారు డబ్బు వెనక్కి ఇవ్వకపోతే పోలీస్ స్టేషన్ లో కేసులు పెట్టాలని ఆయన సూచించారు. జడ్చర్ల పట్టణంలోని ఎర్రగుట్ట ప్రాంతంలో రెండు ఫేజ్ లుగా మొత్తం 560 డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించగా అధికారికంగా వాటిని అర్హులైన వారికి కేటాయించకుండా ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ నేతలు ఒక్కో ఇంటికి రూ.2 లక్షలు చొప్పున అక్రమంగా వసూలు చేసి, అనర్హులను ఆ ఇళ్లలోకి పంపించారని గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. ఈ కారణంగానే జడ్చర్ల పట్టణంలో అర్హులైన పేదలు ఎంతో మంది ఉండగా వారికి కాకుండా ధనవంతులకు, ఇతర ప్రాంతాల వారికి ఎర్రగుట్ట డబుల్ బెడ్రూం ఇండ్లను బీఆర్ఎస్ నేతలు అప్పగించారని చెప్పారు. ప్రస్తుతం పట్టణంలోని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్న నేపథ్యంలో ఈ డబుల్ బెడ్రూంల అవినీతి వ్యవహారం బయటకు వస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినా కట్టుకోవడానికి స్థలం లేక రోడ్ల పక్కన గుడిసెలు వేసుకొని బతికే పేదలు అనేక మంది ఉన్నారనన్నారు. ఇది కాకుండా ఎర్రగుట్టలో డబుల్ బెడ్రూం ఇళు కట్టడానికి తమ సొంత ప్లాట్లు కోల్పోయిన పేదలు కూడా 60 మందికి పైగా ఉన్నారని తెలిపారు. ప్లాట్లు కోల్పోయిన వారికి కూడా బీఆర్ఎస్ నేతల అవినీతి కారణంగా డబుల్ బెడ్రూం ఇళ్లు దక్కలేదని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ అక్రమాలను సరిదిద్దడం కోసం అధికారులు ఎర్రగుట్ట డబుల్ బెడ్రూంలలో ప్రస్తుతం ఉంటున్న వారందరినీ ఖాళీ చేయించి, అర్హులైన స్థానిక పేద కుటుంబాలకు వాటిని కేటాయించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డబుల్



బెడ్రూం ఇళ్ల కోసం ప్లాట్లు పోగొట్టుకున్న వారికి ఈ కేటాయింపుల్లో ప్రాదాన్యత ఇవ్వాలని కోరారు. ఈ విషయంలో రెవెన్యూ, మున్సిపాలిటీ, హౌసింగ్, పోలీసు అధికారులు సమన్వయంతో కలిసి పని చేసి ఆ ఇళ్లు ఖాళీ చేయించాలని సూచించారు. ఈ విషయాన్ని తాను జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకువెళ్తానని పేర్కొన్నారు. కాగాబీఆర్ఎస్ పార్టీ నేతలకు లక్షల రుపాయలు చెల్లించి ఎర్రగుట్ట డబుల్ బెడ్రూం ఇళ్లలోకి చేరిన వారు ఆ ఇళ్లు ఖాళీ చేసి తమ డబ్బులను బీఆర్ఎస్ నేతల గల్లా పట్టి వసూలు చేసుకోవాలని, వారు డబ్బులు వెనక్కి ఇవ్వకపోతే పోలీస్ కేసులు పెట్టాలని అనిరుధ్ రెడ్డి హితవు చెప్పారు. కొత్తగా 1000 డబుల్ బెడ్రూం ఇళ్లకాగా జడ్చర్ల పట్టణంలో ఇళ్లు కట్టుకోవడానికి ఇళ్ల స్థలాలు లేని వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించడానికి చర్యలు తీసుకుంటున్నామని, పట్టణంలో కొత్తగా దాదాపు 1000 డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించడానికి అవకాశం ఉందని త్వరలోనే దీనికి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించారు. దీనితో పాటుగా పట్టణంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించడానికి కూడా చర్యలు చేపడుతున్నామని వివరించారు.

# మాదక ద్రవ్యాల నివారణ పై నర్సంపేట సోషల్ వెల్ఫేర్ విద్యార్థుల ప్రతిజ్ఞ.



నర్సంపేట మండలం జూన్ 26 (నిజం చెపుతాం న్యూస్ ):నర్సంపేట సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో జరిగిన మాదక ద్రవ్యల నియంత్రణ అవగాహన కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ఈ విధంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అవి మాదక ద్రవ్యాలను ఎప్పుడూ వినియోగించను, వాటిని దూరంగా ఉంచుతాను.

మా కుటుంబం, సమాజం మరియు దేశ భవిష్యత్తును కాపాడే బాధ్యత నాది అని గుర్తించుకుంటాను.

నా తోటి మిత్రులను కూడా ఈ మాదక ద్రవ్యాల విషపూరిత ప్రభావాల నుంచి రక్షించేందుకు సహకరిస్తాను.

మానసిక ఆరోగ్యం, శారీరక ఆరోగ్యం కోసం మాదక ద్రవ్యాలను పూర్తిగా నిరాకరిస్తాను.

మాదక ద్రవ్యాల విస్తరణను అడ్డుకోవడానికి నా వంతు ప్రయత్నం చేస్తాను.

ఒక బాధ్యత గల పౌరుడిగా, ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు కట్టుబడి ఉంటాము అని నర్సంపేట సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు ఉపాధ్యాయుల ముందు ప్రతిజ్ఞ చేశారు.

# ఎనర్జీ సెక్రటరీగా, బాధ్యతలు స్వీకరించిన నవీన్ మిట్టల్ నీ..మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు..

రామగుండం జూన్ 26, (నిజం న్యూస్)నూతనంగా ఎనర్జీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన నవీన్ మిట్టల్ ని రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్.రాజ్ ఠాగూర్,పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు విజయ రమణారావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో విద్యుత్ రంగ అభివృద్ధి, అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల పురోగతిపై వినతులు,అభిప్రాయాలను పంచుకున్నారు.శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ రామగుండం నియోజకవర్గంలోని, ప్రాధాన్యతను వివరించారు.గతంలో దేశానికి విద్యుత్ సరఫరాలో ప్రధానంగా కీలకపాత్ర పోషించిన రామగుండం,మళ్లీ అదే ఘనతను అందుకోవాలని కోరారు.ప్రత్యేకంగా, రామగుండం జెన్కో పవర్ ప్లాంట్ లో..1%ఇ%800 మెగావాట్ల శక్తితో నూతన విద్యుత్



యూనిట్ నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించాలని ఎనర్జీ సెక్రటరీకి విజ్ఞప్తి చేశారు.ఈ పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ ద్వారా..ప్రాంతీయ అభివృద్ధికు దోహదపడుతుంది.ఉద్యోగావకాశాలు భారీగా పెరుగుతాయి.విద్యుత్ సరఫరా స్థిరత సాధ్యమవుతుంది.టీఎస్ జెన్కో ప్రతిష్ట కూడా మరింత బలపడుతుంది.ఇకపోతే,పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు కూడా..ఈ ప్రాజెక్టుకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.పెద్దపల్లి, రామగుండం జిల్లాలో ఉన్న ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారుఎనర్జీ సెక్రటరీ ఈ వినతిని సానుకూలంగా స్వీకరించి,అన్ని సాంకేతిక మరియు పరిపాలన అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశం విద్యుత్ రంగ అభివృద్ధికి ఒక కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని శాసనసభ్యులు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం దృఢంగా పనిచేస్తోందని వారు తెలిపారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం నందు 2025 %-% 2026 విద్యా సంవత్సరానికి లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక

మహబూబాబాద్, జూన్.26, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్ ) 2025 %-% 2026 విద్యా సంవత్సరానికి గాను, బెస్టు అవేలబుల్ స్కూల్ స్కీం లో ప్రవేశాలకు పత్రిక ప్రకటన ద్వారా దరఖాస్తులు కోరీయున్నాము. పత్రిక ప్రకటనకు మహబూబాబాద్ జిల్లా లోని వివిధ ప్రాంతముల నుండి మూడవ తరగతి, ఐదవ తరగతి మరియు ఎనిమిదవ తరగతి నందు ప్రవేశాల కొరకు మొత్తము (486) ధరఖాస్తులు సమర్పించియున్నారు. తేది: 28-06-2025 రోజున ప్రాజెక్ట్ అధికారి, ఐ టి డి ఎ ఏటూరునాగారం గారి సమక్షములో ఐ డి ఓ సి మీటింగ్ హాల్, మహబూబాబాద్ నందు "బెస్టు అవైలబుల్ స్కూల్ పథకమునకు" కమిటి సభ్యుల ద్వారా మరియు హాజరయిన గిరిజన విద్యార్థులు తల్లితండ్రుల సమక్షాన (486) దరఖాస్తులు పరిశీలించి లాటరీ పద్ధతి ద్వారా మొత్తము (73) గిరిజన విద్యార్థులను తరగతి వారిగా మరియు కేటగిరీ వారిగా ఎంపిక చేయబడును.మొత్తం సీట్లు (73) లో 3వ, తరగతికి 50% అనగా (37), 5వ, తరగతికి 25% అనగా (18), 8వ, తరగతికి 25% అనగా (18) సీట్ల చొప్పున కేటాయించబడును మొత్తం సీట్లలో 33% బాలికలకు కేటాయించబడును, ఒక కుటుంబంనుండి ఒక్కరు మాత్రమే ఈ స్కీం క్రింద అర్హులు, బాలికలకు ఈ నిభందన వర్తించదు, మరియు గిరిజన తెగల జనాభా నిష్పత్తి ప్రాతినిద్యానికి అనుగుణంగా సీట్లు కేటాయించబడును.

# ఎవ్వరైనా ఎమ్మెల్యే పేరు చెప్పుకొని దందాలకు పాల్పడితే సహించేది లేదు

### - ఇందిరమ్మ ఇళ్ల లో అవినీతికి పాల్పడితే ఈ సెల్ నెంబర్ 8328473007 కు సమాచారం అందించండి. ఎమ్మెల్యే డా" మురళీ నాయక్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 26,( నిజం చెప్తాను న్యూస్) మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమం తోప్రజాపాలనకొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పూర్తి భరోసా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు .పేద ప్రజలకు ఆరోగ్య అవసరాల రిత్య ఆరోగ్యశ్రీ 10లక్షల వరకు పెంచిన గొప్ప కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం..తెలంగాణ రాష్ట్ర చరిత్రలో తొలిసారి కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసి, రాష్ట్ర రైతులకు పెద్ద ఊరటను అందించిన ఘనత ఇందిరమ్మ ప్రజాప్రభుత్వానిదే అన్నారు దేశ చరిత్రలో ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు రైతుభరోసా పథకాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎలాంటి పరిమితులు, షరతులు విధించకుండా వ్యవసాయ భూముల జాబితాలో ఉన్న మొత్తం విస్తీర్ణానికి పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించింది అని అన్నారు ఎకరాకు ₹12,000 రైతు భరోసా 1.49 కోట్ల ఎకరాలకు నిధుల విడుదల చేయడంతో రైతుల కళ్ళలో ఆనంధోత్సాహం కలుగుతుంది అని,రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చామని రైతులకు ఉచిత కరెంట్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,సబ్సిడీ గ్యాస్ , సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.మహబూబాబాద్ నియోజకవర్గంలో కేసముద్రం మున్సిపాలిటీ, మహబూబాబాద్ మున్సిపాలిటీకి 150 కోట్ల రూపాయల తో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు భూమి పూజ శంకుస్థాపనలకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి చేతులు మీదుగా ఈ కార్యక్రమము నిర్వహించబడుతుంది కావున అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయగలరు అని అన్నారు మహబూబాబాద్ నియోజకవర్గాన్ని గతంలో కంటే మెరుగైన అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు నామీద చేసే దుష్ప్రచారాలు నాయకులు కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు..అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా దగ్గరికి నేరుగా రాకున్నా నేను మీకు ఇబ్బందులు కలగొద్దని ఒక ఉ



ద్దేశంతో డయల్ యువర్ ఎమ్మెల్యే 8328473007 నెంబర్ పెట్టాను మీరు ఫోన్ కాల్ చేసి మీ సమస్య తెలియజేస్తే త్వరితన సమస్య పూర్తి చేసే విధంగా కృషి చేస్తారన్నారు దయచేసి ప్రతి ఒక్కరు ఈ యొక్క సేవలను సద్వినియోగపరుచుకొని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ కోరారు...ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖలీల్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మహబూబాబాద్ మండల అధ్యక్షులు, మిటకంటి రాంరెడ్డి,మాజీ కౌన్సిలర్ పోతురాజు రాజు, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి,పట్టణ నాయకులు రామరాజు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు , మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి....

### - కెవిపిఎస్ ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమాలు. జిల్లా కార్యదర్శి దూడ్డెల రామ్మూర్తి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 26, (నిజం చెప్తాను న్యూస్).లౌకిక ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉన్నదని దానిని కాపాడుకోవడానికి ప్రజలతో కలిసి కెవిపిఎస్ సామాజిక ఉద్యమాలను నిర్వహించాలని జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పిలుపునిచ్చారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పెరమండ్ల జగన్నాథ భవనంలో కెవిపిఎస్ రాజకీయ శిక్షణ తరగతులు రెండు రోజులతో ముగిశాయి. పెట్టుబడీ దారి సమాజంలో దోపిడీ పద్ధతులపై ఎస్ఎం రెడ్డి క్లాస్ బోధించగా, "సంఘం నిర్మాణం- కెవిపిఎస్ కర్తవ్యాలు" అంశంపై దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ , రాష్ట్రపతి హోదాలో ఉన్న దళితులకు వారికి సైతం ఈ దేశంలో అవమానాలు జరుగుతున్నాయని, రామ మందిరం గుడి ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్రపతిని అవకాశం కల్పించకుండా మనోధర్మ సిద్ధాంతంతో బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ దేశాన్ని పాలిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో ఆర్థిక సామాజిక సమానత్వం రాకపోగా, దేశ సంపదనంతా ఉన్నంత వర్గాలకు దోచిపెడుతూ అట్టడుగు వర్గాలను ఆకలితో చస్తున్న దేశ ప్రధాని పట్టించుకోరు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ఏర్పడిన రాజ్యాంగం ప్రమాదపు అంచుల్లో ఉందని దానిని రక్షించుకోవడం కెవిపిఎస్ కర్తవ్యంగా పని చేయాలన్నారు.చాప కింద నీరుల కుల వివక్షత రూపాలు కొనసాగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి సామాజిక వర్గం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టవలసిన అధికారులు చేసేది ఏం లేక చేతులు ఎత్తేసారని అవమానానికి ఆవేదనకు గురవుతున్న వారికి కెవిపిఎస్ అండగా నిలుస్తుంది అన్నారు. అర్హులైన దళితులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు అవకాశాలు కల్పించాలని కోరారు. రానున్న కాలంలో జరగబోయే సామాజిక ఉద్యమాలకు ప్రజలను సంసిద్ధం చేయాలన్నారు. ఈ క్లాసులకు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా, జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, జిల్లా నాయకులు చింత ఎల్లయ్య, మందుల మహేందర్, శేషం ప్రశాంత్, పులిపాటి నాగరాజ్, సోమవరపు ఎల్లయ్య, మచ్చ వెంకన్న, వెంకట్ రాములు, బాణాల ఎల్లయ్య, సిహెచ్ రేణుక, గంగుల రాణి, దుర్గం మానస, దైద శాంత కుమారి, శెట్టి సుజాత, తదితరులు పాల్గొన్నారు.



# భూక్య సంజీవ్ నాయక్ నాయకత్వంలో రాష్ట్ర మహాసభ విజయవంతం

**- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మాలోత్ సంతోష్ నాయక్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 26(నిజం న్యూస్)సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భూక్ సంజీవ్ నాయక్ గారి అధ్యక్షతన రాష్ట్ర మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభకు వరంగల్ జిల్లా నుండి సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మాలోత్ సంతోష్ నాయక్ గారి నేతృత్వంలో భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ రైతు సేన జిల్లా నాయకుడు మూడు రమేష్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు గుగులోత్ రాజేందర్, కొత్తగూడ మండల అధ్యక్షుడు బోడ. సుమన్ నాయక్, ప్రముఖ నాయకులు బోడ. నవీన్ నాయక్, భూక్య. రాజు నాయక్, బానోత్. సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ మహాసభలో సేవాలాల్ సేన లక్ష్యాలు, భవిష్యత్తు కార్యాచరణలు, ఆదివాసీ హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై విశేషంగా చర్చలు జరగాయి. రాష్ట్ర వ్యాప్తంగా లంబాడి సమాజ అభ్యున్నతికి సేవాలాల్ సేన కట్టుబడి పని చేస్తుందన్న సందేశాన్ని నాయకులు పునరుద్ఘాటించారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

**- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**
**- డాక్టర్ అడ్డాల సత్యనారాయణ"**




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 26 :- స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి)లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరిగింది. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్య భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆదిత్య డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలు వ్యక్తిగత, కుటుంబ జీవనాన్ని అధోగతి పాలు చేస్తాయని అన్నారు. విద్యార్థి యువత ఆరోగ్య భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోస్టర్లు తయారు చేసిన విద్యార్థులను డాక్టర్ అడ్డాల అభినందించారు. అనంతరం కాకినాడ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. భానుగుడి కూడలి వద్ద జరిగిన మానవహారంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐ డి ఏ, ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి,అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు అభినందించారుఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి టి తేజేశ్వరరావు, సీనియర్ వాలంటీర్ శ్రీ కళ్యాణ్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి

**- కేంద్ర మంత్రికి వినతి పత్రం**



మచిలీపట్నం, జూన్ 26,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించే విధంగా కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కు భారతీయ జనతా పార్టీ నాయకులు వినతి పత్రం అందచేసారు. మంత్రి మచిలీపట్నం వచ్చిన సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బందరు పోర్టుకు అనుసంధానంగా పార్లమెంట్ పరిధిలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా పరిశ్రమలను స్థాపించాలని కోరారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ కు సరైన పరిశ్రమలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రం ఆర్థికంగా నిలబడటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. అలాగే బందరు పోర్టు నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇటువంటి స్థితిలో ఈ ప్రాంతంలో మంచి ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా కేంద్రం పరిశ్రమలను స్థాపించాలని కోరారు. దీనికి సానుకూలంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ స్పందించారు. నూతన పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ విషయంపై ప్రధాన మంత్రి దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కూనపురెడ్డి శ్రీనివాస రావు,ఘంటా సతీష్ కుమార్ నాయుడు,బొడ్డు సునీల్,నగేష్,శివం,తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ అభివృద్ధి,కార్మికుల సంక్షేమమే ఐఎన్‌టియుసి ముఖ్య లక్ష్యం





రామగుండం జూన్ 26, (నిజం న్యూస్) ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ పెద్దలు జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, ఐ ఎన్ టి యు సి అర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ కె.సదానందం అధ్యక్షతన సిఎస్పీ లో గెట్ మీటింగ్ పెట్టడం జరిగింది. ఇట్టి గెట్ మీటింగ్ కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి మాట్లాడుతూ... సింగరేణి సంస్థ ను రాష్ట్ర ప్రభుత్వ సహకారం తో సంస్థ విస్తరించడమే, కాకుండా,సింగరేణి ప్రాంత అభివృద్ధి, ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాల కల్పన కొరకు అనునిత్యం ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ప్రభుత్వ పెద్దలు భట్టి విక్రమార్క డిప్యూటీ సియం,ఐటి మినిస్టర్ పెద్దలు శ్రీధర్ బాబు తో.. స్థానిక ఎం.ఎల్.ఏ మక్కాన్ సింగ్ తో మాట్లాడుతూ... సింగరేణి భవిష్యత్ కోసం కార్మికుల సంక్షేమం కోసం అనునిత్యం ఐఎన్టీయూసీ పక్షాన కృషి చేస్తూ,కార్మికుల సమస్యల పైన పోరాడుతూ..ఉంటుందని అలాగే ఈ ఆర్థిక సంవత్సరం లాభాల కొరకై సింగరేణి యాజమాన్యంతో మాట్లాడుతూ...వెంటనే ఆడిట్ చేయాలని డిమాండ్ చేశారు అలాగే సింగరేణి లో పని చేస్తున్న కార్మికులు సొంత ఇంటి కల,పెర్క్ పై అలవెన్స్ మరియు మహిళా ఉద్యోగుల భద్రత, మారు పేర్ల,విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యలను పరిష్కరించే బాధ్యత ఐ ఎన్ టి యు సి తీసుకుంటుంది అని, అలాగే,ఇక్కడ స్థానిక జీడీకే 1 సి ఎస్ పీ లో నెలకున్న,సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మెమోరాండం ద్వారా సి ఎస్ పీ హెచ్ ఓ డి ని కోరారు. రానున్న రోజుల్లో సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సహకారం తీసుకొని కార్మికులకు ఐ ఎన్ టి యు సి ఎల్లవేళలా అండగా ఉంటామని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను అమలు చేపిస్తూ కార్మికుల కు నిరంతరం ఐ ఎన్ టి యు సి ద్వారా,సేవలు అందిస్తునే ఉంటామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి,జాయింట్ జనరల్ సెక్రటరీ బత్తుల పోషం,గడ్డం కృష్ణ, డిప్యూటీ జనరల్ సెక్రటరీ మల్లికార్జున్, పుట్ట రమేష్,బ్రాంచ్ సెక్రటరీ గుండేటి శ్రీనివాస్,ఎదులాపురం శ్రీనివాస్,ఆంజనేయులు,సిఎస్పీ పిట్ సెక్రటరీ గణపతి దామోదర్,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ మురళి,ఆర్గనైజింగ్ సెక్రటరీ విక్రమ్ వివిధ గనుల పిట్ సెక్రటరీ లు సిఎస్పీ పిట్ కమిటీ నాయకులు,సిఎస్పీ ఉద్యోగులు,మహిళా సోదరీమణులు,కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# చత్రపతి సాహు మారాజ్ 150 వ జయంతి...

**- పార్నంది రామయ్య, సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 26, (నిజం న్యూస్)గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద చత్రపతి సాహు మహారాజ్ 151 వ జయంతిని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నాంది రామయ్య హాజరై పూలమాల అలంకరించి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ, సాహూ మహారాజ్ 1874 జూన్ 26న జన్మించారు. మరాఠాల బోంస్లే రాజ్య వంశానికి చెందిన రాజు చత్రపతి రాజర్షి సాహు నాలుగవ రాజర్షి సాహూ మహారాజ్ కొల్లాపూర్ సాహూ అని కూడా పిలుస్తారు. ఆయన భారత రాచరిక రాష్ట్రమైన కొల్లాపూర్ మొదటి మహారాజ్ (1900-1922) చత్రపతి సాహు మహారాజ్ ప్రజాస్వామ్యవాది అయిన సంఘసంస్కర్త అతని పాలనలో నిమ్న కులాలు, కులేతర సమూహాలకు రిజర్వేషన్ వ్యవస్థ కులం మతంతో సంబంధం లేకుండా విద్యకు ప్రాప్యతను విస్తరించడం వంటి ప్రగతిశీల విధానాలను అమలు చేయడం జరిగింది. కళాకారులు దత్తోబ పవార్ డిక్టొభా దాల్వి ద్వారా సాహూ మారాజును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పరిచయం చేశారు. భీమ్రావు గొప్ప తెలివితేటలు అంటరానితనం గురించి అతని విప్లవాత్మక ఆలోచనలు మహారాజును ఆకట్టుకున్నాయి. ఇద్దరు అనేకసార్లు కలుసుకున్నారు కుల ఆధారిత రిజర్వేషన్ అందించడం ద్వారా కుల విభజన ప్రతికూలతను తొలగించడానికి సాధ్యమైన మార్గాలను పరిశీలించారు. వారి అనుబంధం 1922 సాహు మరణించే వరకు కొనసాగింది అన్నారు ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ళ వెంకన్న, మండల అధ్యక్షులు చుంచా బాలయ్య ,కాంగ్రెస్ జిల్లా నాయకులు కొమ్మాలు నాయక్, గోర్ బంజారా రాష్ట్ర అధ్యక్షులు భానోత్ మంగీలాల్ నాయక్, బీరం శ్రీపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, పి సురేందర్ కాంగ్రెస్ మండల నాయకులు, చెంగుడాల వీరస్వామి అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు, ఈసం పాపారావు కళాకారుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో భారీగా నిర్వహించిన ర్యాలీ





మహబూబాబాద్, జూన్, 26, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్ ) గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కోర్ట్, ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి పాల్గొని పచ్చ జెండా ఊపి ప్రారంభించారువిద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీ ఎం.ఆర్.ఓ ఆఫీసు నుండి మీదుగా నెహ్రూ చౌరస్తా కోర్ట్ సెంటర్ వరకు కొనసాగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ మాట్లాడుతూ సమాజానికి మహమ్మారిలా మారిన మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా పాఠశాలల నుండే అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలని వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు చెబుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాల భారీన పడినట్లయితే మళ్లీ వెనక్కు రాలేరని పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకునే చర్యలతోనే మత్తు పదార్థాల నియంత్రణకు వీలు కలుగుతుందన్నారు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులతో నిరంతరం వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని వారి అలవాట్లను గమనించాలన్నారు ప్రస్తుత సమాజంలో అందరూ బిజీగానే ఉంటున్నారని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ పిల్లలతో ప్రతిరోజు మాట్లాడుతూ వారికి ఉన్న ఇష్టాలను తెలుసుకోవాలని ఏం చేయాలనుకుంటున్నారనే విషయాలను తెలుసుకుని సకారాత్మక ఆలోచనా దృక్పథంతో ముందుకు తీసుకువెళ్లాలన్నారు. పిల్లలతో మాట్లాడటం ద్వారా ఇష్టాలు,లక్ష్యాలు తెలుస్తాయని , ఒకవేళ మంచికి భిన్నమైన ఆలోచనలు ఉన్నట్లయితే వాటిని ఆపే అవకాశం లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతోనే సమాజంలో మార్పు కు పునాది వేయగలుగుతామన్నారు మాదకద్రవ్యాల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో ఎంతో ముఖ్యమైనది అన్నారు ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణలో పోలీసు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు, పాఠశాల స్థాయి నుంచే డ్రగ్స్ పై అవగాహన పొందాలని తద్వారా డ్రగ్ రహిత సమాజాన్ని చూడగలుగుతామన్నారు ఈ సందర్భంగా ప్లెడ్జ్ వాల్ పై డ్రగ్స్ నియంత్రణ కై సంతకాలను సేకరించారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ధనమ్మ, అడిషనల్ ఎస్పీ తిరుపతి రావు, ఎక్సైజ్ అధికారి కిరణ్, మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మెన్ నాగావాణి, సఖీ సిబ్బంది, ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వినియోగించకుండా అవగాహన..




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజాం బ్యూరో( రామరాజు) జూన్ 26: -అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో గురువారం పిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మత్తుపదార్థాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారుఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ రత్నారావు మత్తుపదార్థాల నుండి యువతను దూరంగా ఉంచే విధంగా విద్యార్థులలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రధాన అతిథిగా హాజరైన టూ టౌన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ కేవీఎస్ సత్యనారాయణ మత్తుపదార్థాల వాడకంపై చట్టపరమైన మరియు సామాజిక భయంకర ఫలితాల గురించి స్పష్టంగా వివరించారు. గౌరవ అతిథులుగా హాజరైన పిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కె అంజనేయులు అలయన్స్ క్లబ్ చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందించి, విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. పూర్వ జిల్లా గవర్నర్ కొవ్వూరి మునిరెడ్డి మాదక ద్రవ్యాల వలన వ్యక్తిగత, సామాజిక జీవితంలో వచ్చే నష్టాలపై వివరించారు. కార్యక్రమ సమన్వయకర్త ఆర్ రవి శంకర్ పట్నాయక్, క్లబ్ వ్యవస్థాపకులు దిలీప్ కుమార్ సదనాని, సీనియర్ అడ్వకేట్ సునీల్ కుమార్ తదితరులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకానికి సంబంధించిన చట్టపరమైన పరిణామాలు గురించి వివరించి, యువతను మేల్కొలిపేలా ప్రసంగించారు. అతిథులకు క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ రత్నారావు, సభ్యులు శాలువా, పుష్పహారాలు, మెమెంటోలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ సభ్యులు అధ్యాపక సిబ్బంది యాదవిలి మురళీధర్, కుడిపూడి వెంకటేశ్వర, క్లబ్ కార్యదర్శి దులుపుడి రామకృష్ణ, కోశాధికారి దామిశెట్టి శ్రీనివాసరావు, జి శ్యాం ప్రసాద్ రెడ్డి, సిహెచ్ జాన్ శామ్యూల్, జి పావని, ఎస్విఎల్జి వర్మ, ఎం వెంకటేశ్వర్లు, ఎం కృష్ణరావు, డివి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్






నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండల అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, జూన్ 26,అల్లూరి సీతారామరాజు జిల్లా న్యూస్ జూలై 01వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు) లో జరుగనున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేస్తున్న నేపథ్యంలో సంబంధిత పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ ధర్బర్, ఇతర అధికారులతో తో కలసి గురువారం ఉదయం పాడేరు మండలం లగిశపల్లిలో హెలిపేడ్ స్థలాన్ని, బహిరంగ సభ నిర్వహణ స్థలాన్ని అలాగే పెన్షన్ పంపిణీ ఉగ్గ%శీ% గొయ్యి గ్రామంలో పరిశీలించారు. ముఖ్యమంత్రి సభాస్థలికి చేరుకునే దగ్గర నుంచి తిరుగుపయనమయ్యే వరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ఎ.ఎస్.పి ధీరజ్, డి.ఎస్.పి షేక్ అహమ్మద్ షెహాబాజ్, ఎ.ఎస్.పిజిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి పి మురళీ, తహసీల్దార్ వి. త్రినాథరావు నాయుడు తదితరులు.

# దేవరపల్లి సచివాలయం లో రికార్డులు తనిఖీ చేసిన ఎంపీడీవో

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్ 26గూడెం కొత్త వీధి మండలంలో దేవరపల్లి పంచాయతీ సచివాలయంలో విజిట్ చేసి రికార్డులు తనిఖీ చేసిన జీకే వీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మరియు డిప్యూటీ ఎంపీడీవో, అనంతరం సచివాల సిబ్బంది అందరూ సమయానికి డ్యూటీకి రావాలని ప్రతి ఒక్కరు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని తెలపడం జరిగింది



# దామనపల్లి రైతు సేవ కేంద్రం ని పరిశీలించిన ఏవో మధుసూదన్ రావు







**- రైతులు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి**
**- రైతు సేవ కేంద్రంలో విత్తనాల పంపిణీలు ఎటువంటి అవకతవకలు జరగలేదు**

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్ 26,అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ కేంద్రంలో రైతు సేవా కేంద్రాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు పరిశీలించారు. విత్తనాల పంపిణీలో అవకతవకలు జరిగాయని కొంతమంది సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంతో స్పందించిన వ్యవసాయ శాఖ అధికారి విత్తనాల స్టాకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత శుక్రవారం లబ్ధిదారులైన రైతులు విత్తనాలను తీసుకోవటం జరిగిందని, అయితే వర్షం కారణంగా వాటిని అక్కడే ఉంచేసి బుధవారం ప్రైవేట్ వెహికల్ లో వారి గృహాలకు తరలించుకున్నారని తెలిపారు. బుధవారం అగ్రికల్చర్ అసిస్టెంట్ సెలవులో ఉన్నారని, స్టాకు రూమ్ యొక్క తాళాలు ఆయన వద్దే ఉన్నాయని రైతులకు మాత్రమే విత్తనాలు పంపిణీ జరిగిందని తెలిపారు. బుధవారం విత్తనాల పంపిణీ జరగలేదు. శుక్రవారం రైతులు అక్కడ ఉంచుకున్న విత్తనాలను మాత్రమే తరలించుకున్నారు తప్ప ఎటువంటి అవకతవకలు జరగలేదని తెలిపారు. సబ్సిడీ విత్తనాలు అవసరమైన రైతులు రైతు సేవ కేంద్రానికి వచ్చి విత్తనాలను తీసుకోవాలని తెలిపారు. అర్హులైన రైతులకు విత్తనాలు పంపిణీ చేయాలని అగ్రికల్చర్ అసిస్టెంట్కు ఆదేశించారు. అనంతరం పంచాయతీ కేంద్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కార్యక్రమంలో భాగంగా పంటల బీమా పాఠశాల కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణతో కలిసి పాల్గొన్నారు రైతులు తమ పంటలకు భీమా చేయించుకోవాలని సర్పంచ్ మరియు ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో దామనాపల్లి పేసా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



**- ఎమ్. ఎస్. నాయకర్ జూనియర్ లో నషా ముక్త భారత్ కై ప్రతిజ్ఞ.**

కాకినాడ, జూన్ 26 (నిజం ప్రతినిధి):డ్రగ్స్ రహిత సమాజాన్ని సాధించడానికి విద్యార్థి యువత 'ప్రతిన' పూనాలని ఎమ్. ఎస్. ఎన్. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్. విజయకుమారి విద్యార్థులకు పిలుపునిచ్చారు.గురువారం ఉదయం అంతర్జాతీయ మాదక దృవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ -విద్యార్థి యువత పై వాటి దుష్ప్రభావం పై అవగాహన కల్పించడమైనది.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిసలైతే మెదడు, నాడీ మండల వ్యవస్థలు చిన్నాభిన్న మవుతాయన్నారు.విద్యార్థి జీవితం, కుటుంబ జీవనం, మానవ సంబంధాలు, సామాజిక సంబంధాలు అస్తవ్యస్తమవుతాయన్నారు. యువశక్తి సక్రమ వినియోగానికి డ్రగ్స్ ద్వారా పెను ముప్పు కలుగుతుందని, అప్రమత్తంగా అవగాహనతో డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలాలని ప్రిన్సిపాల్ విజయకుమారి గారు విద్యార్థులకు పిలుపునిచ్చారుఅనంతరం సివిక్స్ అధ్యాపకులు చిట్టూరి చిట్టిబాబు విద్యార్థులచే నషా ముక్త భారత్ కై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




# బాపట్లజిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ సేవలు విస్తరింప చేయాలి... కలెక్టర్ వెంకట మురళి



బాపట్ల, (నిజం చెపుతాం) జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ సేవలను విస్తరింప చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పిలుపు నిచ్చారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఇండియన్ రెడ్ క్రాస్ అవార్డుల ప్రధా నోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో రెడ్ క్రాస్ సేవలు వెలకట్టలేనివున్నారు.రెడ్ క్రాస్ సభ్యత్వల నమోదుతో రాష్ట్రంలో బాపట్ల జిల్లాకు మంచి గుర్తింపు వచ్చింద న్నారు. గవర్నర్ చేతుల మీదుగా "రెడ్ క్రాస్ బెస్ట్ అవార్డు" అందుకోవటం గర్వంగా ఉంద న్నారు.రెడ్ క్రాస్ సభ్యత్వాల నమోదు లో రాష్ట్రంలోనే ప్రథమస్థానం నిలిచామన్నారు. కృష్ణానది వరదల సమయంలో వరద బాధితులకు రెడ్ క్రాస్ బృదం అందించిన సేవలు భేష్ అని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు ఎంతో సహాయంగా ఉన్నయన్నారు.ప్రపంచంలో రెడ్ క్రాస్ మంచి స్వచ్ఛంద సంస్థఅని అన్నారు. విపత్తులు, అత్యవసర సమయాల్లో రెడ్ క్రాస్ సేవలు అభి నంద నీయమన్నారు. ప్రజల ఆరోగ్యం మరియు సంరక్షణలో రెడ్ క్రాస్ ముందు ఉంటుందని ఆయన అన్నారు.సభ్యత్వల నమోదు లో ముఖ్య పాత్ర పోషించిన అధికారు లకుజిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అభినందించారు అలాగే బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని యొక్క సేవలు మరింతగా విస్తరించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, జిల్లా అధికారులు, రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు, ప్రజలు పాల్గొనడం జరిగింది .

# ఆంధ్రప్రదేశ్ రాష్టనికి ఫారెస్ట్ అకాడమీ కీ శంకుస్థాపన...





ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం జవాన్ చెరువు నిజం బ్యూరో (రామరాజు ) జూన్ 26:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్రస్థాయి ఫారెస్ట్ అకాడమీ లేక సిబ్బందికి అవసరమైన శిక్షణను అందించలేకపోయారు. ఇటువంటి సమయంలో రాష్ట్రానికి ఒక ఫారెస్ట్ అకాడమీ అవసరం అనుకున్నప్పుడు రాజానగరం నియోజకవర్గం దివాన్ చెరువు లో రాష్ట్ర స్థాయి ఫారెస్ట్ అకాడమీ నెలకొల్పితే బాగుంటుందని ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.. ఈ విషయంపై శ్రీ పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సుమారు 12. 5 ఎకరాలలో ఫారెస్ట్ అకాడమీ దివాన్ చెరువు లో ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరిగింది. నేడు రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా శంఖుస్థాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది..ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం శాఖ మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్ , జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# మహిళా పోలీసులకు, అంగన్వాడి సూపర్వైజర్లకు, రివ్యూ మీటింగ్

**- జీకే వీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మరియు డిప్యూటీ ఎంపీడీవో**

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్ 26 గూడెం కొత్త వీధి మండలంలో మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ వద్ద జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండలంలో ఉన్న మహిళా పోలీస్ లకు, అంగన్వాడి సూపర్వైజర్లకు రివ్యూ మీటింగ్ పెట్టడం జరిగినది ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో జీరో టు సిక్స్ ఇయర్స్ పిల్లలకు ఆధార్ లేని వారికి వెంటనే బాల ఆధార్ కార్డుని చేయించమని అలాగే వీళ్లలో బర్త్ సర్టిఫికెట్ ఉన్నవాళ్ళకి వెంటనే ఆధార్ కార్డును చేయించమని బర్త్ సర్టిఫికెట్ లేని వారికి సచివాలయం ద్వారా ప్రాసెస్ చేయమని అలాగే ఆధార్ క్యాంప్స్ కూడా ఎక్కువ హ్యాబిటేషన్స్ చివర గ్రామాలలో ఉంటారో వాళ్ల సైడు ఈ ఆధార్ కేంద్రాలు క్యాంప్ లాగా పెట్టి వాళ్లందరికీ కూడా ఆధార్ చేయించమని చెప్పడం జరిగినది,అలాగే అంగన్వాడీలలో పోసన అభియాన్ ఆహారం ఆధార్ ద్వారానే అందిస్తున్నారు కాబట్టి తప్పనిసరిగా ఆధార్ ని తీయించవలసిందిగా చెప్పడం జరిగింది అలాగే మహిళా పోలీసులు బాల్య వివాహాల గురించి గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు పెట్టాలని తెలపడం జరిగింది,



# పెదవలసలో అంతర్జాతీయ మాదకద్రవ్యల వ్యతిరేక దినోత్సవం





నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్ 26 మండలంలో పెదవలసలోని సిఆర్పిఎఫ్ పోలీస్ కమాండెంట్ మనోజ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలోని సీఆర్పీఎఫ్ ఎ/234వ బెటాలియన్ కమాండెంట్ ఇన్స్పెక్టర్ కుసులప్ప పోలీస్ బృందంతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం టెంట్ల వీధి నుండి మధ్యలో వీధి వరకు అవగాహన సిఆర్పిఎఫ్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు.